


కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనకర విధానాలను రెట్టించిన ఉత్సాహంతో ప్రజల్లోకి తీసుకువెళ్ళే విధంగా రాష్ట్ర బడ్జెట్ రూపొందించారు. రాష్ట్ర ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులను మెరుగుపర్చుకునే విధంగా, బడ్జెటులో, ఆయా రంగాలకు నిధులు కేటాయించిన తీరు అర్థవంతంగా ఉంది.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



మంగళవారం 17.02.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 301 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


## గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో

# ఏపీకి కొత్త దశ-దిశ





- ప్రజా సాధికారత, సంపద సృష్టి లక్ష్యంగా పనిచేస్తున్నాం
- బిల్ గేట్స్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పాలనా విధానాలపై సీఎం ప్రజెంటేషన్
- కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలుపై బిల్ గేట్స్ ప్రశంసలు
- డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది కీలక పాత్రగా గేట్స్ కితాబు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశ-దిశ ఏర్పడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ అమరావతి రాక చారిత్రాత్మకంగా నిలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ ప్రజల సాధికారతకు ఇది దోహదపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం బిల్ గేట్స్ అమరావతి పర్యటనలో భాగంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి... ముందుగా గేట్స్, ఆయన బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్‌తో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 1997లో మొదటిసారి తాను బిల్ గేట్స్‌ను కలిశానని... హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించానని... మైక్రోసాఫ్ట్ రాకతో ఇప్పుడు హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలబడిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తాను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీలో వనరులకు లోటు లేదని, సంపద సృష్టి జరగాల్సి ఉందన్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 2047 నాటికి రాష్ట్రాన్నినెంబర్‌వన్ చేస్తామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

**చంద్రబాబు విజనరీ అని ఆనాడే తెలిసింది:** సమావేశంలో మాట్లాడిన బిల్ గేట్స్...డిజిటల్ విప్లవానికి భారత్‌లో బలమైన పునాదులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు. తాను మొదటిసారి చంద్రబాబును కలిసినప్పుడు ఆయన ఆలోచనల్లో ముందుచూపు ఉందనే విషయాన్ని ఆనాడే గ్రహించినట్టు వెల్లడించారు. ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత దగ్గరగా ఉన్నారని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో ఆరోగ్య రంగానికి చెందిన ప్రాజెక్టులే మెజార్టీ ప్రాజెక్టులని తెలిపారు. ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నది తన ఆశయమన్నారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమం అద్భుతంగా ఉందని అభినందించారు. మిగతా 2లో...

## ప్రపంచాన్ని శాసించే దిశగా భారత్!

- ఢిల్లీలో ఘనంగా 'ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026' ప్రారంభం




**ఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్) :** కృత్రిమ మేధ రంగంలో ప్రపంచాన్ని శాసించే దిశగా భారత్ మరో కీలక అడుగు వేసింది. దేశ రాజధానిలోని భారత్ మండపంలో ఐదు రోజుల పాటు జరిగే 'ఇండియా-AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సదస్సుతో పాటు 'ఇండియా AI ఇంపాక్ట్ ఎక్స్‌పో'ను అధికారికంగా ప్రారంభించారు.

**గ్లోబల్ సౌత్‌లో మొదటి గ్లోబల్ సదస్సు.. :** ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమిలో ఇటువంటి అంతర్జాతీయ AIసదస్సు నిర్వహించడం ఇదే తొలిసారి అధికారులు చెబుతున్నారు. ఈ సదస్సు ద్వారా అంతర్జాతీయ AI ప్రమాణాలను రూపొందించడంలో భారత్ తన కీలక పాత్రను చాటుకోనుంది. సుమారు 100 కు పైగా దేశాల ప్రతినిధులు హాజరవుతున్న ఈ ఈవెంట్ కోసం ఇప్పటికే రెండు లక్షల మందికి పైగా ఆన్‌లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

**ఎక్స్‌పోలో స్టార్టప్‌ల సందడి.. :** ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోడీ ఎక్స్‌పోలోని వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ ప్రదర్శనలో అత్యంత సామర్థ్యం గల 600 స్టార్టప్‌లు తమ ఆవిష్కరణలను ప్రదర్శిస్తున్నాయి. ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ

మిగతా 2లో...



# ఏపీలో టెక్ పాలన గ్రేట్



2లో



- ఆర్టీజీఎస్ సందర్శన అనంతరం బిల్ గేట్స్ వ్యాఖ్య
- డేటాలేక్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి గేట్స్‌కు వివరించిన సీఎం
- ప్రజల జీవితాల్లో ఆర్టీజీఎస్ మార్పు తెస్తోందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెక్నాలజీతో అందిస్తున్న పాలన అద్భుతంగా ఉందని గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. సోమవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సందర్శించిన బిల్ గేట్స్ అక్కడ డిస్‌ప్లే వాల్స్‌పై ప్రదర్శించిన ప్రజంటేషన్లను తిలకించారు.

## కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రం దశ దిశ మార్చే బడ్జెట్

- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) :** కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనకర విధానాలను రెట్టించిన ఉత్సాహంతో ప్రజల్లోకి తీసుకువెళ్ళే విధంగా 2026-2027 రాష్ట్ర బడ్జెట్ రూపొందించారని, రాష్ట్ర ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులను మెరుగుపర్చుకునే విధంగా, బడ్జెట్ లో, ఆయా రంగాలకు నిధులు కేటాయించిన తీరు అర్థవంతంగా ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తమ హర్షం వెలిబుచ్చారు. స్థానిక నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు వ్యవసాయ రంగానికి, పంచాయితీరాజ్ విభాగానికి, విద్య, వైద్య రంగాలకు బడ్జెట్ లో కేటాయించిన నిధుల ద్వారా ఆయా రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యత వ్యక్తమవుతుందన్నారు 19నెలల కూటమి పాలనలో ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తు, విభిన్న సామాజిక వర్గాల సంక్షేమం, ఆర్థిక అభవృద్ధి చేకూరే విధంగా 3,32,205 కోట్ల బడ్జెట్ లో, ఆయా ప్రధాన రంగాలకు కేటాయింపులు గత బడ్జెట్ కంటె మిన్నగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన తీరు సూపర్ హిట్ అన్నారు.

## బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతం



- హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..? అంటూ సీఎం చంద్రబాబును పలకరించిన బిల్ గేట్స్
- మంత్రులను బిల్ గేట్స్‌కు పరిచయం చేసిన సీఎం చంద్రబాబు

2 లో

## అన్నదాతలకు ఏఐ, అగ్రిటెక్ సేవలు అత్యద్భుతం



2లో

## ప్రపంచానికే గొప్ప ఆర్థిక వృద్ధి కేంద్రంగా భారత్

- పీటీఐ ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ



**నేషనల్ డెస్క్ (జర్నలిస్ట్ ఫైల్):** అంతర్జాతీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా స్థిరమైన వృద్ధితో భారత్ నేడు ప్రపంచానికి గొప్ప ఆర్థిక వృద్ధి కేంద్రంగా మారిందని ప్రధాని

2లో

## బిల్‌గేట్స్‌కు ఘన స్వాగతం



**గన్నవరం(జర్నలిస్ట్ ఫైల్) :** గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్‌గేట్స్ గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. ఆయనకు మంత్రులు లోకేశ్, అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్‌తో పాటు జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. మిగతా 2లో...

## పట్టా ఉంది... స్థలం లేదు

# గత వైసీపీ ప్రభుత్వ దుర్మార్గం



- జనతా వారధిలో వెల్లువెత్తిన ఫిర్యాదులు
- సమగ్ర విచారణ కోరిన ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** 2019-2024 మధ్య పేదల ఇండ్ల పట్టాల పేరిట జరిగిన నకిలీ పంపిణీ, భూమి చూపించకుండా కేవలం కాగితాలిచ్చి ప్రజలను మోసం చేసిన ఘటనలపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో బీజేపీ నాయకులు వినతిపత్రాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. మిగతా 3లో...

## పాలనలో ప్రక్రియలు, నిబంధనల్లో సరళీకరణ



- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమీక్ష
- ఆర్టీజీఎస్‌లో బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులకు సీఎం అభినందన

3 లో

## బడ్జెటులో'ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త'కు భారీ కేటాయింపులు

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల (మీఎస్ఎంఈ) రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని, రాష్ట్ర ప్రతిష్టాత్మక పథకం మిగతా 3లో...

## భారత్‌లో తొలి గో సంస్కృతి మ్యూజియం



**మథుర(జర్నలిస్ట్ ఫైల్) :** శాస్త్రపరంగా గో ఉత్పత్తుల విశిష్టతను తెలియచెప్పే లక్ష్యంతో ఉత్తరప్రదేశ్ మథురలోని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వెటెర్నరీ సైన్స్ యూనివర్సిటీ క్యాంప్‌సలో గో సంస్కృతి మ్యూజియం ఏర్పాటు చేయనున్నారు. బ్రజ్ తీర్థ్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో దేశంలోనే ఈ తరహాలో ఏర్పాటు చేసే తొలి మ్యూజియం ఇది. వందకు పైగా దేశవాలీ ఆవుల మోడల్స్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తారు. ఇదే చోట ఓ డైరీ పార్లర్ కూడా ఏర్పాటు చేసి ఆవు పాలు, పెరుగు, నెయ్యితో పాటు ఇతర గో ఉత్పత్తులను సాధారణ ప్రజానీకానికి అందుబాటులో ఉంచుతారు. గో ఉత్పత్తులతో కలిగే లాభాలను శాస్త్రపరంగా వివరిస్తారు.

## రూ. 5 కోట్లతో 'ప్రజారోగ్య అత్యవసర కార్యకలాపాల కేంద్రం'

- అంటు వ్యాధులు, ఫుడ్ పాయిజనింగ్ వంటి అవుట్ బ్రేక్స్, విపత్తులు వంటి ఘటనలపై నిరంతర నిఘా
- బాధితులకు సత్వరం సేవలు అందేలా సదరు శాఖలతో సమన్వయం
- హైస్పీడ్ డేటా ట్రాన్స్‌ఫర్, ఇతర అత్యాధునిక సౌకర్యాల కల్పన
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో మంగళగిరి కేంద్రంగా 'ప్రజారోగ్య అత్యవసర సేవల కేంద్రం' (పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్) సిద్ధమైంది. ప్రకృతి వైపరీత్యాలు జరిగినపుడు, అంటు వ్యాధులు ( జ్వరాలు డయేరియా, ఇతర) ప్రబలినప్పుడు, ఫుడ్ పాయిజనింగ్ కేసులు ఎక్కువగా ఉన్నపుడు, కొవిడ్ లాంటి అసాధారణ పరిస్థితులు ఉత్పన్నమయ్యే సందర్భాల్లో తీసుకోవాల్సిన ముందస్తు ఘటనల ఆధారంగా తీసుకోవాల్సిన చర్యలను వైద్య, ఆరోగ్య శాఖ ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా తీసుకుంటుంది. మిగతా 3లో...

# గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఏపీకి కొత్త దశ-దిశ

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, వారికి సరైన రీతిలో... తగిన స్థాయిలో విద్యా బోధన చేయడానికి ఏఐ సహాయపడుతుందన్నారు. విద్యారంగంలో మార్పు తీసుకురావడానికి ఏఐ-టెక్నాలజీ ఉపయోగపడుతుందని చెప్పిన బిల్ గేట్స్, వ్యవసాయం రంగం చాలా ముఖ్యమైనదిగా అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ సాయంతో ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం...టెక్నాలజీని రైతులకు అందించేందుకు... ఏఐను వ్యవసాయంతో ఇంటిగ్రేట్ చేస్తూ కృషి చేయడాన్ని అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో ఏఐని ఇంతలా వినియోగంచడం లేదని... కానీ ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందుండటం మంచి పరిణామమని చెప్పారు. విపత్తుల నిర్వహణ కోసం టెక్నాలజీతో ముందస్తు అంచనాలు వేసి... ప్రాణ నష్టం జరగ్గకుండా జాగ్రత్తలు తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేయడం బాగుందన్నారు. చంద్రబాబు తనకు గుడ్ ఓల్డ్ ఫ్రెండ్ అని సమావేశంలో బిల్ గేట్స్ సరదాగా వ్యాఖ్యానించారు.



**పది సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047 సాకారం :** స్వర్ణాంధ్ర 2047 విజన్, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాలసీలు, లక్ష్యాలు, కార్యక్రమాలపై బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి ప్రజెంటేషన్ ఇచ్చారు. జీరో పావర్టీ, సంపూర్ణ ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నీటి భద్రత, రైతు-అగ్రి టెక్, ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్, ఎనర్జీ-ఫ్యూయల్, ప్రోడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్... ఈ 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ఏపీ ప్రభుత్వ విధానమని... దీనికి ఆధార్ ధృవీకరణ, వ్యక్తిగత, కుటుంబ డేటా లేక్, కుటుంబ సమాచారం, రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వ సమగ్ర డేటా, అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటా సేకరణ, వాట్సాప్ గవర్నెన్స్, డిజి వెరిపై వంటి అప్లికేషన్ల వినియోగం ద్వారా భవిష్యత్ కోసం పూర్తి సన్నద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. టెక్నాలజీ ఆధారిత థీమాటిక్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే క్వాంటం వ్యాలీ-డిజైన్ - ఫౌండ్రీగా అమరావతి, డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లు, ఎలక్ట్రానిక్స్-ఏరో సిటీగా లేపాక్షి, ఎలక్ట్రానిక్స్-స్పేస్ సిటీగా తిరుపతిని అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 10 రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఏఐని వినియోగిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 98 ఏఐ యూజ్ కేసులు, 43 హ్యాకథాన్లు ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నాయన్నారు. మొత్తం 7 డేటా లెక్ ప్రాజెక్టులు ప్రారంభించినట్టు తెలిపారు.

**2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీగా రాష్ట్రం :** స్వర్ణాంధ్ర-2047 నాటికి ముఖ్య లక్ష్యాలు నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 'ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఎకానమీని 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీగా తీర్చిదిద్దడం, తలసరి ఆదాయం ప్రస్తుతం 3,400 డాలర్లు ఉండగా 2047 నాటికి దీనిని 42,000 డాలర్లకు పెంచడం, ఎగుమతులు 20.7 బిలియన్ డాలర్ల నుంచి 450 బిలియన్ డాలర్లకు పెంచడం, నిరుద్యోగితను 4.1 శాతం నుంచి 2 శాతం కన్నా తగ్గించడం, మహిళా కార్మికుల సంఖ్యను 45.8 శాతం 80 శాతానికి పెంచడం, ప్రస్తుతం 72 శాతంగా ఉన్న అక్షరాస్యతను 100 శాతానికి తీసుకువెళ్లడం, 95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండేలా చూడటం, సగటు ఆయుర్ధాయం 85 ఏళ్లు, ఎంఎంఆర్ ప్రతీ లక్ష జననాలకు 5, ఐఎంఆర్ ప్రతీ వెయ్యి జననాలకు 2 కన్నా తగ్గించగలగడం, గర్భిణులలో రక్తహీనత సమస్య, వైద్యంపై వ్యక్తిగత ఖర్చు 5 శాతానికి తగ్గించడమే లక్ష్యం'గా సీఎం చెప్పారు.

**విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యం :** విద్యారంగంలో అనుసరిస్తున్న ఆధునిక విధానాల గురించి కూడా ముఖ్యమంత్రి స్పష్టంగా తెలియజేశారు. ఇందుకు గేట్స్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారంపైనా సంతోషం వ్యక్తం చేశారు. లిటరసీ-న్యూమరసీపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టి పెట్టిందని, 35,000 పాఠశాలల్లో చదువుతున్న 13.4 లక్షల విద్యార్థులకు ఉపకరించేలా ఓఆర్ఎఫ్ టూల్ వినియోగిస్తున్నామని సీఎం చెప్పారు. వ్యవసాయం, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నామని వివరించారు. ఏఐ ద్వారా సాగుకు సలహాలు అందించడమే కాకుండా, డ్రోన్లు సహా వ్యవసాయ యంత్రాలను అద్దెప్రాతిపదికన వినియోగించుకునేలా అందుబాటులో ఉంచామన్నారు. తెగుళ్లు, చీడపీడలపై ముందస్తు హెచ్చరికలు చేయడం ద్వారా రైతులు నష్టపోకుండా కాపాడటం సాధ్యమవుతోందని పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను తెలిపారు. గోధార్ ద్వారా పశువుల ఆరోగ్య సంరక్షణ చేపట్టామన్నారు. విద్యుత్-పశుగ్రాసం వినియోగంలో వృధాను తగ్గించగలిగామని చెప్పారు. భూసార పరీక్షలు, మార్కెట్ సలహాలు, సమర్ధ నీటి నిర్వహణ సాగులో పెనుమార్పులు తీసుకువస్తున్నామని వివరించారు.

**జూలై కల్లా రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' :** వైద్యరంగంలో తెచ్చిన మార్పులు-సాధించిన ఫలితాలను బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. హై లెవెల్ ఎక్స్‌పర్ట్ అడ్వైజరీ గ్రూప్ ఏర్పాటు చేశామన్నారు. డబ్ల్యుహెచ్‌వో, అశోకా యూనివర్సిటీ సహకారంతో నేషనల్ హెల్త్ ఏఐ స్ట్రాటజీ వర్క్‌షాప్ నిర్వహించామన్నారు. యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్, ఏబీడీఎం (ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్) అమలు సహా తక్కువ ఖర్చుకే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 71 లక్షల మందికి 41 పరీక్షల ద్వారా స్క్రీనింగ్ పూర్తి చేశామని చెప్పారు. 'సంజీవని' కార్యక్రమాన్ని సమగ్ర ఆరోగ్య వేదికగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కుప్పంలో ఇప్పటికే సంజీవని పైలట్ ప్రాజెక్టు చేపట్టగా, విజయవంతమైందన్నారు. 2.9 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయగా, 109 ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 5.2 కోట్ల ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా జూలై 2026 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి ఏఐ డాక్టర్‌ను ఇవ్వాలనేది రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. టీబీ రోగులకు పోషకాహారం అందిస్తున్నామని, ఎన్టీఆర్ హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో డీఎంఐడీసీ స్థాపించామన్నారు. ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టుగా 'అమరావతి స్కూల్ ఆఫ్ బయోడిజైన్' చేపట్టామన్నారు.

**బిల్ గేట్స్‌తో మంత్రుల ఇంటరాక్షన్ :** సమావేశంలో పలు అంశాలపై ప్రశ్నలు వేసి మంత్రులు పయ్యావుల, సత్యకుమార్ యాదవ్ గేట్స్ అభిప్రాయాలు తెలుసుకున్నారు. హైదరాబాద్‌లో మైక్రో సాఫ్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ఆలోచనకు కారణమేంటని మంత్రి పయ్యావుల అడగ్గా..... దీనికి బిల్ గేట్స్ ఆసక్తికర సమాధానం చెప్పారు. నాడు చంద్రబాబు ఐటీని ప్రమోట్ చేయడం వల్ల టెక్ నిపుణులు చాలా మంది హైదరాబాద్ నుంచే వచ్చేవారని అన్నారు. అదే సమయంలో చంద్రబాబు మైక్రో సాఫ్ట్ కార్యాలయాన్ని హైదరాబాద్ లో పెట్టాలనే ప్రతిపాదన పెట్టారని బిల్ గేట్స్ తెలిపారు. దీనిపై తమ వద్ద పని చేసే వారి అభిప్రాయం కోరితే... హైదరాబాద్ సెంటర్ ఏర్పాటు చేస్తే తాము వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారని బిల్ గేట్స్ సమావేశంలో వివరించారు. ఇప్పుడు కూడా భారతదేశంలో మైక్రో సాఫ్ట్ కంపెనీల్లో పని చేసే చాలా మంది ఉద్యోగుల్లో హైదరాబాద్ వారే ఎక్కువగా ఉన్నారని బిల్ గేట్స్ అన్నారు. ఇక ఏఐ ద్వారా ఆరోగ్య సేవలు ఏ విధంగా అందించవచ్చని బిల్ గేట్స్‌ను మంత్రి సత్యకుమార్ అడిగారు. ఏఐ టెక్నాలజీతో ఆరోగ్య రంగంలో మెరుగైన సేవలు అందించవచ్చని... నాణ్యమైన, నిపుణుల వైద్య సేవలను మారుమూల ప్రాంతాలకు కూడా అందించే అవకాశం ఉంటుందని గేట్స్ వెల్లడించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బాబు ఏ అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా... AI రాకతో ఉద్యోగాలను పునర్నిర్వచించాల్సిన అవసరం ఉందని బిల్ గేట్స్ అభిప్రాయపడ్డారు. అలాగే ఈ వారం ఢిల్లీలో జరుగుతున్న AI ఇంపాక్ట్ సమ్మిట్‌లో కూడా AI వల్ల వచ్చే అవకాశాలు, ఎదురయ్యే సవాళ్ల గురించి ప్రపంచంలోని AI నిపుణులంతా చర్చిస్తారని గేట్స్ వివరించారు.

## ప్రపంచాన్ని శాసించే దిశగా భారత్!



(మొదటి పేజీ తరువాయి)

వంటి 13 దేశాలు ప్రత్యేక పెవిలియన్లను ఏర్పాటు చేసి అంతర్జాతీయ సహకారాన్ని చాటుతున్నాయి. ఈ సమ్మిట్‌ను పీపుల్ (ప్రజలు), ప్లానెట్ (గ్రహం), ప్రోగ్రెస్ (పురోగతి) అనే మూడు చక్రాల (థీమ్స్) ఆధారంగా రూపొందించారు.

**రేపటి నుంచి సామాన్యులకు.. :** 7,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 10 ప్రధాన ఏరినాల్లో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 16న ప్రధాని చేతుల మీదుగా ప్రారంభమైన ఈ ప్రదర్శన, ఫిబ్రవరి 17 నుంచి సామాన్య ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ సదస్సు ఫిబ్రవరి 20 వరకు కొనసాగుతుంది. భారతదేశాన్ని గ్లోబల్ AI హబ్‌గా మార్చడమే లక్ష్యంగా జరుగుతున్న ఈ సదస్సులో ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు, దిగ్గజ టెక్ కంపెనీలు కలిసి పనిచేయనున్నాయి.

## బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..? ఇదీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి బిల్ గేట్స్ పలకరింపు. సోమవారం ఏపీలో పర్యటించేందుకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. చంద్రబాబును చూడగానే.. బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు. హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ అంటూ సీఎం చంద్రబాబును బిల్ గేట్స్ అడిగారు. ఆ తర్వాత తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి పరిచయం చేశారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను మంత్రి నారా లోకేష్ రిసీవ్ చేసుకున్నారు. విమానాశ్రయం వద్ద బిల్ గేట్స్‌కు స్వాగతం పలికిన బృందంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఉన్నారు.

## బిల్‌గేట్స్‌కు ఘన స్వాగతం




(మొదటి పేజీ తరువాయి)

అనంతరం వారంతా సచివాలయానికి బయల్దేరారు. అంతకుముందు బిల్ గేట్స్ ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం ఆంధ్రప్రదేశ్ గన్నవరం విమానాశ్రయంలో ల్యాండ్ అవ్వడానికి సోమవారం ఉదయం కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. పొగమంచు కారణంగా విమానానికి ల్యాండింగ్ క్లియరెన్స్ లభించకపోవడంతో, అది విమానాశ్రయం సమీపంలోనే గాల్లో కొద్దిసేపు చక్కర్లు కొట్టవలసి వచ్చింది. అనంతరం వాతావరణం కుదుటపడడంతో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. అనంతరం ఆయన బృందం నేరుగా సచివాలయానికి చేరుకుంది.

సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో బిల్ గేట్స్ భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్) విధానాలు, వాటి ఫలితాలను సీఎం బిల్ గేట్స్ కు వివరించనున్నారు. ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయం, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల విస్తరణ, కొత్త భాగస్వామ్యాలపై ఇరుపక్షాల మధ్య చర్చలు జరుగనున్నాయి.

## అసిస్టెంట్ కమిషనర్ కుమార్తె వేడుకలు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** కేంద్ర జి.ఎస్.టి, కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ జెట్టా వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ రిసెప్షన్ లో మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు పాల్గొన్నారు. గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు లోని వి.ఎ.ఆర్ గార్డెన్స్ లో సోమవారం జరిగిన కళ్యాణ వేడుకలో నూతన వధూవరులు ప్రతీక్, నిశ్చలను నక్కా ఆనంద్ బాబు ఆశీర్వదించారు. వరుడు తండ్రి గూడపాటి రవి ప్రసాదరావు రాష్ట్ర జి.ఎస్.టి అధికారి కావడంతో..వేడుక ప్రాంగణమంతా స్టేట్, సెంట్రల్ జీఎస్టి అధికారులతో కళ కళ లాడింది. ఈ సందర్భంగా పలువురు ఐ.ఎ.ఎస్, ఐ.ఆర్.ఎస్ ఉన్నతాధికారులు, విశ్రాంత అధికారులు కొత్త జంట ను దీవించారు.

## కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రం దశ దిశ మార్చే బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో ఏరాష్ట్రంలో కూడా ఈతరహా సంక్షేమం అమలు చేసిన విధానం లేదన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ విధానం చెబుతుందని, సంజీవని పథకం ద్వారా ప్రజల ఆరోగ్యానికి మెరుగైన వైద్యం అనే బరోసాను సాకారం చేస్తుంది కూటమి ప్రభుత్వమని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో కరోనా సమయంలో, మాస్కులు లేవన్నందుకు డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిగా చిత్రీకరించి కడతేర్చిన చరిత్ర వారి దైతే, మెరుగైన వైద్యానికి తగిన సౌకర్యాలు కల్పించే విధానం కూటమి ప్రభుత్వానిదని అన్నారు. కేంద్రంలోని కూటమి ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ లో, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతోపాటు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవాకాశాలకు, స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులకు ప్రాధాన్యత నివ్వడం గమనించాల్సిన అంశమన్నారు. పారిశ్రామిక రంగంలో తీసుకువస్తున్న పెను మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం లక్ష్యాల సాధనకు వడిగా అడుగులు ముందుకు వేస్తుందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసే విధానాలతొ, క్రమశిక్షణ లేని ఆర్థిక విధానాలతొ, అందిన కాడికి దోచుకుని అప్పుల



ఊబిగా మార్చిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, గాడిలో పెట్టే సంస్కరణలతొ ముఖ్యమంత్రి చంద్రబాబు తమ దైన విజన్ తొ, కూటమి నాయకత్వాన్ని కలుపు వెళు తున్నారని అన్నారు. అన్నా క్యాంటిన్ ల ద్వారా ఆకలి బాధ ఎవరికి ఉండరాదన్న విధానాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. అన్ని సామాజిక వర్గాల్లొ ఆర్థిక లేమితొ ఉన్నవారిని గుర్తించి, వారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తున్న క్రమంలొ, ముస్లీమ్ మైనార్టీ వర్గాలకు గుర్తింపు తీసుకు వచ్చింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాలలోనే అన్న విషయాన్ని గుర్తు చేశారు. సామాజిక ఫెంక్షన్ పెంపుల చంద్రబాబు చేసిన పెద్ద సాహసమని అన్నారు. గత వైసిపి పాలనలో వెయ్య రూపాయల పెంపుకు 5సంవత్సరాలు పడితే, కూటమి అధికారం చేపట్టగానే ఇచ్చిన హామి మేరకు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి, ప్రతినెల మొదటి తారీకున ఫెంక్షన్ టంచన్ గా ఇంటి ముందుకు వెళ్ళి ఇస్తున్నారని, ఒకటవతేదీ సెలవు దినమైతె, ఆ ముందురోజునే ఫెంక్షన్ పంపిణి పండుగలా నిర్వహిస్తుంది కూటమి ప్రభుత్వమే అన్నారు. గత ప్రభుత్వం రైతు పొట్ట కొడితే, కూటమి ప్రభుత్వం ధాన్యం సేకరణ చేసిన 24గంటల్లోనే నగదు రైతు ఖాతాల్లో వేసిందని, రైతుబరోసా పేరిట సంవత్సరానికి 14వేలు, రాష్ట్రం,6వేలు కేంద్రం వాటాగా, రైతుఖాతాలో 20వేలు జమ చేస్తున్నది కూటమి ప్రభుత్వమే అన్నారు. అన్నివర్గాలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్ మన రాష్ట్ర బడ్జెట్ అని ఎమ్మెల్సీ ఆలపాటి వారిదైన శైలిలొ బడ్జెట్ కేటాయింపులు వివరించారు. ఈసమావేశం పట్టణ పార్టీ అధ్యక్షులు మహ్మద్ కుద్దూస్, పార్టీ నాయకులు కేసన కోటేశ్వరరావు,మండలపార్టీ అధ్యక్షులు నల్లిబోయిన నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, పద్మశాలీయ కార్పోరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ మార్కెట్ యార్డ్ వైస్ చర్మన్ పాలడుగు సురేంద్ర, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, మల్లవరపు విజయ్, పలువురు కౌన్సిలర్లు,పార్టీలోని వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో టెక్ పాలన గ్రేట్

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీజీఎస్ నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆసాంతం పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ముందుగా రాష్ట్రంలోని డేటా లేక్ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ విభాగాలనూ అనుసంధానించామని తద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు బిల్ గేట్స్‌కు డిస్ ప్లే వాల్స్ ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి దానిని ప్రజలకు వేగంగా అందిస్తున్నట్టు తెలియచేశారు. 42 రకాల సమాచారాన్ని ప్రజలకు, రైతులకు అందించటం ద్వారా తక్షణం స్పందించేందుకు ఆస్కారం కలుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవల్ని కూడా సులభతరం చేశామని...ప్రజల చేతుల్లోకి 921 సేవలను తీసుకెళ్లామని సీఎం వివరించారు. వీటిని ఆసక్తిగా పరిశీలించిన బిల్ గేట్స్ పౌరసేవలను సులభతరం చేయటం బాగుందని కితాబిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరిస్తున్న తీరును తెలుసుకున్నారు. రాష్ట్రంలో జీఎస్డీపీ పెరుగుదలను కూడా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఏపీలోని ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని ముఖ్యమంత్రిని గేట్స్ అడిగారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి బ్లాక్ చైన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులను భద్రపరుస్తున్నామని వివరించారు. భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేసి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వ డాక్యుమెంట్లను ప్రజలకు



అందుబాటులో ఉంచేలా ఏపీ ఏఐ సెర్చ్ బార్ ను అందుబాటులోకి తెచ్చామని అధికారులు గేట్స్‌కు ప్రజంటేషన్ ఇచ్చారు. దీనిని పరిశీలించిన బిల్ గేట్స్ పన్నుల వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందని వ్యాఖ్యానించారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో పన్నుల వసూళ్ల ప్రక్రియ బాగా సులభతరమైందని, వసూళ్లు కూడా పెరిగాయని ముఖ్యమంత్రి వివరించారు.

**సంజీవని ప్రాజెక్టు వెరీ నైస్ : గేట్స్ :** గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును గేట్స్ అత్యంత ఆసక్తిగా పరిశీలించారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి వైద్య పరీక్షల అనంతరం ఏం చర్యలు చేపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటే వారికి ఎలాంటి సేవలు అందుతున్నాయని గేట్స్ ఆరా తీశారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రాజెక్టు చక్కగా ఉందని కితాబు ఇస్తూ... దట్స్ వెరీ నైస్ అంటూ గేట్స్ వ్యాఖ్యానించారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్ స్టైల్ మార్పు, ఆహారం తీసుకునే అంశాల్లో సలహాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఏఐ వినియోగం ద్వారా ప్రాథమికంగా వారి సందేహాలను తీర్చేలా వైద్య సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి వైద్య సేవలు అందించే విధానం చాలా బాగుందని ప్రశంసించారు. భారత్ బయోడిజైన్ ద్వారా భవిష్యత్తులో వైద్య సేవలు అందించే విధానాన్ని గేట్స్ అడిగి తెలుసుకున్నారు. అల్ట్రా సౌండ్ పరీక్షలు, స్కానింగ్ పరీక్షల కోసం గర్భిణులు ఎక్కువ వ్యయం చేయాల్సి వస్తోందని.. డయాగ్నోస్టిక్స్ సేవలు తక్కువ వ్యయానికే అందితే వారికి వెసులుబాటు ఉంటుందని గేట్స్ వ్యాఖ్యానించారు. అనంతరం ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాలపై ఇచ్చిన ప్రజంటేషన్‌ను కూడా బిల్ గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. రాజధాని నిర్మాణంలో 30 శాతం మేర నీటి వనరులు, పచ్చదనం కోసం కేటాయించిన ప్రణాళిక బాగుందని అన్నారు. రాజధాని నిర్మాణం జరుగుతున్న తీరును గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ గ్రేట్ వర్క్ అంటూ వ్యాఖ్యానించారు.

**గేట్స్‌కు యువ అధికారుల ప్రజెంటేషన్ :** అంతకుముందు ఆర్టీజీఎస్ కేంద్రంలోకి వచ్చిన బిల్ గేట్స్‌కు వీడియో డిస్ ప్లే వాల్‌పై యువ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఆర్టీజీఎస్ ప్రత్యేక అధికారులు ధాత్రిరెడ్డి, మలికా గార్గ్, ప్రఖర్ జైన్, సౌరబ్ గౌర్, సురేశ్ కుమార్‌లు ప్రజంటేషన్ల ద్వారా డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్సు, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్టీజీఎస్ కేంద్రంలో జరిగిన ప్రజంటేషన్ల కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ కె.విజయానంద్ సహా తదితర అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు ఏఐ, అగ్రిటెక్ సేవలు అత్యద్భుతం



- వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన బిల్ గేట్స్
- సాగులో యాప్, డ్రోన్ల వినియోగం పరిశీలన
- సీఎం చంద్రబాబుకు, బిల్ గేట్స్‌కు రైతుల ఆత్మీయ స్వాగతం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాంకేతిక వినియోగం, ఏఐ ఆధారిత రైతు సేవలను గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఉండవల్లి కరకట్ట సమీపంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సోమవారం సందర్శించిన గేట్స్‌కు రైతుల్లో సాంకేతిక వినియోగాన్ని పెంచే కార్యక్రమాలపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. వ్యవసాయం-అనుబంధ రంగాల్లో దిగుబడి పెంపు, సాగు ఖర్చు తగ్గింపుపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలిపారు. అలాగే నాణ్యమైన పంట ఉత్పత్తుల ఎగుమతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంభించి రైతులకు అధిక ఆదాయం వచ్చేలా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు రైతు సేవా కేంద్రాల్లో అనలిటిక్స్, మానిటరింగ్ డాష్‌బోర్డులు వినియోగిస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళా రైతులు మణి, అన్నపూర్ణ... ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించిన ఏపీఏఐఎంఎస్ రైతు యాప్ గురించి గేట్స్‌కు తెలియజేశారు. ఈ యాప్ ద్వారా ఏ పంటలు పండించాలి, సాగునీటి నిర్వహణ, నేల స్వభావం, ధరలు, మార్కెట్ సమాచారం, పురుగు మందుల నియంత్రణ వంటి విషయాలు సులభంగా తెలుసుకుంటున్నామని చెప్పారు. ఏఐ ద్వారా పంట తెగుళ్ల గుర్తింపు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అలాగే డ్రోన్ సేవలు పొంది పురుగు మందులను వినియోగిస్తున్న తీరును తెలిపారు. బిల్ గేట్స్ సమక్షంలోనే రైతులు ఏఐ టూల్ ఉపయోగించి, వ్యాధి సోకిన మొక్క ఫోటో తీసి అప్లోడ్ చేశారు. ఆ వ్యాధిని ఏఐ గుర్తించి నివారణ సూచనలు అందించింది. అనంతరం డ్రోన్ సేవను బుక్ చేయగా, మొక్కకు వ్యాధి వ్యాపించిన చోట డ్రోన్ స్ప్రే చేసింది. ఇది స్వయంగా చూసిన బిల్ గేట్స్... రైతులకు ఏఐ-అగ్రి టెక్ సేవలు అత్యద్భుతంగా అందిస్తున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించారు. మరోవైపు స్థానిక రైతులతో బిల్ గేట్స్ ముఖాముఖి చర్చించారు. మొదటగా వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, బిల్ గేట్స్‌కు మహిళా రైతులు ఆత్మీయంగా స్వాగతం పలికారు. వారు స్వయంగా వండి తీసుకువచ్చిన స్థానిక వంటలను బిల్ గేట్స్ రుచి చూశారు. ఈ సందర్భంగా సేంద్రీయ సాగు పద్ధతులతో పండించిన ఉత్పత్తులను బిల్ గేట్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పార్వతీ పరమేశ్వరుల గ్రామోత్సవం



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) :** కాలజ్ఞాన ప్రబోధ కర్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి పౌత్రి శ్రీ ఈశ్వరి దేవి మఠం నందు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు కార్యదర్శి సుంకు సురేష్ బాబు మరియు నూట ఇబ్బంద్రు వారి ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల గ్రామోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ గ్రామోత్సవం నందు నూట ఇబ్బంద్రు గోత్రాల వారు పాల్గొని అమ్మవారి దర్శనం అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు అధ్యక్షులు వెంకట సురేష్ బాబు గారిని పూలమాలతో సత్కరించడం జరిగింది.

# పట్టా ఉంది... స్థలం లేదు గత వైసీపీ ప్రభుత్వ దుర్మార్గం



(మొదటి పేజీ తరువాయి)

ఈ ఉద్యమం రాజకీయ ప్రయోజనం కోసం కాదని, పేదవాడి గుండెల్లోంచి వచ్చిన ఆవేదనకు ప్రతినిధిగా "జనతా వారధి" కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు బీజేపీ వెళ్తోందని పేర్కొన్నారు.

**ఎన్నికల కోసం నకిలీ పట్టాలు :** 2024 ఎన్నికల ముందు పేదలకు ఇల్లు ఇస్తామంటూ లక్షల సంఖ్యలో పట్టాలు పంచారని, కానీ వాటిలో చాలా భూమిలేని నకిలీ పత్రాలేనని పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షలకు పైగా పట్టాలు ఇచ్చినట్లు అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రకటించిందని, వాస్తవానికి వాటికన్నా ఎక్కువే పంపిణీ చేసి ఉండవచ్చని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.

**పేదల ఆశలతో చెలగాటం :** "ఈ పట్టాను దేవుడిచ్చిన వరంలా పేదవాడు పూజ గదిలో పెట్టుకున్నాడు. కానీ ఆ కాగితానికి భూమి లేదు, ఇంటికి గోడ లేదు. ఇది మోసం కాదా? ఇది రాజకీయ నేరం కాదా?" అని పీవీఎన్ మాధవ్ ప్రశ్నించారు. పేదవాడి జీవితంతో ఆడిన ఈ రాజకీయ నాటకం అత్యంత క్రూరమైనదని ఆయన వ్యాఖ్యానించారు.

**సమగ్ర విచారణ చేపట్టాలి :** 2019–2024 మధ్య ఇచ్చిన అన్ని పట్టాలపై ప్రత్యేక విచారణ జరపాలని, భూమిలేని పట్టాలు ఎన్ని, నకిలీ పత్రాలు ఎన్ని, ఎవరు తయారు చేశారు, ఎవరి సంతకాలు ఉన్నాయి, ఎవరు ఈ మోసంతో రాజకీయ లాభం పొందారు అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**క్రిమినల్ కేసులు నమోదు చేయాలి :** నకిలీ పట్టాల వెనుక ఉన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఎన్నికల మోసం కింద చర్యలు తీసుకోవాలని, ప్రజలను మోసం చేసిన నాయకులపై నిషేధం విధించాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఇది పరిపాలనా అంశం కాదని, మానవ హక్కుల అంశమని పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు.

**కేంద్ర నిధులు సైతం నిర్వీర్యం :** ప్రధాని నరేంద్ర మోదీ పేదల కోసం కేటాయించిన లక్షల ఇళ్ల నిధులను నిర్వీర్యం చేస్తూ రాష్ట్రంలో పేదల ఆశలతో వైసీపీ చెలగాటం ఆడిందని ఆయన ఆరోపించారు. ఈ చర్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు.

**నిజం బయటకు రావాలి :** గత ప్రభుత్వ అవినీతి అక్రమాలపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరించకూడదని, తక్షణమే విచారణ ప్రారంభించి నిజాన్ని ప్రజలకు చెప్పి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయాల్లో వినతులు సమర్పించే కార్యక్రమాన్ని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్ సమన్వయం చేశారు.

# టెక్కలిలో 50 పడకల ఆయుష్ ఆసుపత్రి



- 15 కోట్లతో నిర్మించేందుకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషికి ఫలితం

**టెక్కలి(జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో 50 పడకల సామర్థ్యంతో సమగ్ర ఆయుష్ ఆసుపత్రి ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రూ. 15 కోట్లు వ్యయంతో ఈ కీలక ప్రాజెక్టును నిర్మించేందుకు ఆయుష్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ కె దినేష్ కుమార్, ఐఏఎస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ హాస్పిటల్ కార్యరూపం దాల్చడం పూర్తిగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారి నిరంతర కృషి, దూరదృష్టి మరియు సమర్థ నాయకత్వం వల్లనే సాధ్యమైంది. జాతీయ ఆయుష్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి గరిష్ట నిధులు రాబట్టడంలో మంత్రి అచ్చెన్నాయుడు గారు కీలక పాత్ర పోషించారు. గ్రామీణ, దూర ప్రాంత ప్రజలకు ఆయుష్ వైద్య సేవలు మరింత చేరువ కావాలనే సంకల్పంతో టెక్కలిని ఆయుష్ వైద్య కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ ఆసుపత్రి ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆయుష్ శాఖ అధికారులు అవసరమైన పరిపాలనా చర్యలను పూర్తి చేసి ఉత్తర్వులు ఇచ్చారు. IPHS, NAM మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ఆసుపత్రి ప్రారంభమైతే శ్రీకాకుళం జిల్లా ప్రజలకు ఆయుర్వేదం, యోగ, నేచురోపతి తదితర ఆయుష్ వైద్య సేవలు ఒకే వేదికపై అందుబాటులోకి రానున్నాయి. ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం దిశగా మంత్రి అచ్చెన్నాయుడు గారి నాయకత్వంలో టెక్కలి నియోజకవర్గం ముందుకు సాగుతోందనడానికి ఇది మరో స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తోంది.

# సహకార ఉద్యోగుల నిరవధిక సమ్మె



**కాకుమాను, (జర్నలిస్ట్ ఫైల్ ):** సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్య వేదిక నేత్రుత్వంలో దీర్ఘకాలిక సమస్యల పారిష్కారం కోరుతూ సోమవారం కాకుమాను సహకారా సిబ్బంది కార్యాలయానికి తాళాలు వేసి సహకార సంఘం ఛైర్పర్సన్ మరియు జి డి సి సి మేనేజర్ కు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఆవిష్కృతంగా నెలకొని ఉన్న సమస్యల ను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జి ఓ నెం 36 ను వెంటనే అమలుపరిచి 2019,2024 పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు చేయాలన్నారు. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యూటీ సీలింగ్ రెండు లక్షలు మాత్రమే చెల్లెస్తున్నారని గ్రాట్యూటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపులు చేయాలన్నారు. సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయసు 62 కు పెంచలన్నారు. 2019 తరువాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ప్రస్తుతం విధులలో ఉన్న సిబ్బంది సీనియరిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలన్నారు. ఉద్యోగులకు ఆరోగ్య భీమా,టర్మ్ ఇన్సూరెన్స్ లు భీమా కల్పించాలనన్నారు. ఇలా పలు రకాల డిమాండ్ ల సాధన కొరకు తాము పోరాటం సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది కె. శేష సాయి, జాన్ బాషా, కరీముల్లా, వెంకట సాయి, రాధా తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో ప్రక్రియలు, నిబంధనల్లో సరళీకరణ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పాలనలో వివిధ ప్రక్రియలను, నిబంధనల్ని మరింత సరళీకరించేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా కొన్ని చట్టాలను కూడా సరళతరం చేసేలా నిర్ణయం తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు అత్యంత సులభంగా ప్రజలకు చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. దీనిపై అధ్యయనం కోసం ఓ కమిటీ వేయాలని ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం సమీక్షించారు. టెక్నాలజీ అనుసంధానంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దీనికి అనుగుణంగా ప్రతీ ప్రభుత్వ శాఖ సన్నద్ధం కావాలని.. సులభతరమైన పౌర సేవల్ని అందించాలని సీఎం సూచించారు. టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా చెల్లింపులు ఇతర ప్రభుత్వ సేవల కోసం ఇబ్బందులు ఎదుర్కోకూడదని... ఆటోమేషన్ దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రజల్లో డిజిటల్ లిటరసీ పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వంలోని 8.20 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణా సామర్థ్యాలను మరింత మెరుగు పరుచుకునేలా వివిధ కోర్సుల్లో శిక్షణ తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ కోర్సులను అందించాలని సీఎం సూచించారు. వార్షిక నివేదికల్లోనూ సామర్థ్యాన్ని ప్రతిఫలించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బిల్ గేట్స్ పర్యటన సందర్భంగా ఆర్టీజీఎస్ కేంద్రంలో ఇచ్చిన ప్రజెంటేషన్లు అద్భుతంగా ఉన్నాయని ఆయన అధికారులను అభినందించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏపీఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టులపై చూపిన ప్రజెంటేషన్లు బిల్ గేట్స్‌ను కూడా ఆకట్టుకున్నాయని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో గేట్స్ ఫౌండేషన్ ద్వారా చేపట్టే ప్రాజెక్టులను రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు.

**అత్యుత్తమ ప్రమాణాలు అనుసరించాలి :** ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల్లో అమలవుతున్న అత్యుత్తమ ప్రమాణాల్ని అన్నింటా అనుసరించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తద్వారా ప్రజల నుంచి మంచి అభిప్రాయం వ్యక్తం అవుతుందని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్నా క్యాంటీన్లలో వడ్డించే ఆహారాన్ని మరింత రుచికరంగా ఉండేలా చూడాలని సీఎం సూచనలు చేశారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలో పరిస్థితులు మెరుగుపడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఒక బెస్ట్ హాస్టల్‌ను మోడల్‌గా తీసుకుని మిగిలిన వాటిలోనూ అవే ప్రమాణాలను పాటించేలా చూడాలన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో విజిబుల్ పోలీసింగ్ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. నేరాల రేటును తగ్గించే అంశంలో పోలీసు విభాగం తమ పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించాలన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న చర్యల్ని ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా ప్రజలకు వివరించాలని హోంశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎప్పటికప్పుడు చెత్తను క్లియర్ చేయటంతో పాటు కలుషిత నీటి సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటి నుంచే ముందస్తు కార్యాచరణ చేపట్టాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు డ్రోన్ వినియోగాన్ని పెంచి పౌరసేవలను మరింత సరళతరం చేయాలన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ కె. విజయానంద్ పురపాలక, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రపంచానికే గొప్ప ఆర్థిక వృద్ధి కేంద్రంగా భారత్

(మొదటి పేజీ తరువాయి)



మోదీ అన్నారు. ఇతర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద (ఎఫ్‌టీఏ) చర్చల్లో బలమైన స్థానంలో ఉండి బేరసారాలు నిర్వహించగలుగుతోందని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాల విషయంలో ఆత్మవిశ్వాసంతో బేరమాడే స్థితిలో లేకపోవటంతో ఒప్పందాలు కుదరలేదని విమర్శించారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఆదివారం ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ నుంచి వివిధ దేశాలతో ఎఫ్‌టీఏలు, దేశ వృద్ధి ప్రస్థానం, వికసిత్ భారత్ భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

**బలమైన స్థానంలో ఉండి బేరమాడాం :** అమెరికాతో ట్రేడ్ డీల్ విషయంలో ప్రతిపక్షాల విమర్శలను ప్రధాని తిప్పికొట్టారు. ట్రేడ్ డీల్స్ చర్చల్లో బలమైన స్థానంలో ఉండి బేరసారాసాలు నిర్వహించామని తెలిపారు. 'ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని పునరుద్ధరించటంతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది. దానివల్లే మేం బలమైన స్థితిలో ఉండి వాణిజ్య ఒప్పంద చర్చల్లో బేరసారాలు నిర్వహించగలిగాం. వస్త్రాలు, తోలు, కెమికల్స్, చేతివృత్తులు, రత్నాలు తదితర రంగాల్లో ఎంఎస్ఎంఈ పరిశ్రమలు మరింత విస్తరించేలా ఎఫ్‌టీఏలను డిజైన్ చేశాం' అని ప్రధాని మోదీ విమర్శించారు.

**ప్రైవేటు రంగానిదే కీలకపాత్ర :** దేశ అభివృద్ధిలో ఇకపై ప్రైవేటు రంగమే కీలకపాత్ర పోషించనుందని ప్రధాని తెలిపారు. ఆవిష్కరణలు, దీర్ఘకాలిక సామర్థ్యం, అంతర్జాతీయ పోటీని తట్టుకొనే విషయాల్లో ప్రైవేటు రంగ సంస్థలు ధైర్యంగా పెట్టుబడులు పెట్టడంపైనే వికసిత్ భారత్ తర్వాతి దశ ఆధారపడి ఉందని చెప్పారు. వికసిత్ భారత్ ఆవిష్కరణలో మహిళలు కీలకపాత్ర పోషించనున్నారని పేర్కొన్నారు. 'వచ్చే పదేళ్లలో నిర్మాణాత్మక సంస్కరణలు, శక్తిమంతమైన ఆవిష్కరణలు, పరిపాలనలో మరింత సరళత అనే మూడు లక్ష్యాల సాధనకు ప్రాధాన్యం ఇస్తాం. స్థిరమైన సంస్కరణలు, ప్రైవేటు రంగంలో ధైర్యంగా పెట్టుబడులు పెట్టడం, మౌలిక వసతుల కల్పనను కొనసాగించటం, డిజిటల్ పరివం–స్తనలపైనే దేశ వృద్ధి ఆధారపడి ఉంది. ప్రాథమిక స్థాయి నుంచి సంస్కరణలు చేపట్టడం వల్లనే నేడు ప్రపంచానికి భారత్ డిజిటల్ లీడర్‌గా ఎదిగింది. డాటా సెంటర్లు యువతకు భారీగా ఉద్యోగాలు కల్పించగలవు. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలను మనదేశంలో డాటా సెంటర్లు ఏర్పాటుచేసేందుకు ఆహ్వానిస్తున్నాం. తర్వాతి తరం టెక్నాలజీ విప్లవానికి నాయకత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

# రూ. 5 కోట్లతో 'ప్రజారోగ్య అత్యవసర కార్యకలాపాల కేంద్రం'

(మొదటి పేజీ తరువాయి)





ఈ కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ, డిజాస్టర్ మేనేజ్మెంటు, ఫైరింగ్, పోలీసు, ఇతర శాఖల సమాచారం పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుంది. వాతావరణం కేంద్రం నుంచి వచ్చే హెచ్చరికలను కూడా. పరిగణనలోనికి తీసుకుని కూడా ఈ కేంద్రంలో ఉండే వారు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటారు. విపత్తుల నిర్వహణ శాఖలో 'ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ పనిచేస్తోంది. వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా ఏరాటవుతున్న ఈ కొత్త కేంద్రం అత్యవసర సమయాల్లో వైద్య సేవలను బాధితులకు ఎలా అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తుంది. ముఖ్యంగా వాచ్, రెస్పాన్స్ అలర్ట్ సూత్రాల ఆధారంగా ఈ కేంద్రం కార్యకలాపాలు కొనసాగుతాయి వైద్య ఆరోగ్య శాఖలో వివిధ విభాగాలు, జిల్లా అధికారుల మధ్య సమన్వయం, ప్రభుత్వ శాఖలను భాగస్వామ్యం చేయడం, ప్రణాళికలు రూపొందించడం, అమలుచేయడం వంటి చర్యలు ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రంగా కొనసాగుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ అనుసంధానంగా ఉంటుందని తెలిపారు. సీనియర్ survivalence అధికారి ఆధ్వర్యంలో ఈ సెంటర్ కార్యకర్తలు కొనసాగుతాయి. కేంద్ర ప్రభుత్వం రూ. 5 కోట్లతో ఈ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంది.

**అత్యాధునిక సౌకర్యాలు! ::** ఈ కేంద్రంలో స్టూడియోతోపాటు హైస్పీడ్ డేటా ట్రాన్స్ పర్, వాయిస్ అండ్ వీడియో కాన్ఫరెన్సింగ్ వంటి సౌకర్యాలను సమకూరుస్తున్నారు. గత ఏడాది జనవరి 21న రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్తో జరిగిన ఒప్పందాన్ని అనుసరించి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంగళగిరిలోని రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలోని మూడో అంతస్తులో ఈ కమాండ్ కంట్రోల్ రూము రూపుదిద్దుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం ఎంపికచేసిన 'హెచ్ఎల్ఎల్ ఏజెన్సీ ద్వారా అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటయ్యే ఈ కేంద్రాన్ని త్వరలో ప్రారంభించనున్నారు. రూ. 5 కోట్లతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద ఈ కమాండ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం తొలివిడత కింద 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఎంపికచేసింది.

# విజయమే సమాజ అభివృద్ధి కి పునాది



- ప్రసాద్ సీడ్స్ అధినేత కారుమంచి ప్రసాద్ బాబు

**కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్):** విద్యార్థి దశ నుండే పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధి కి పునాది అని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రముఖ పారిశ్రామిక వేత్త కారుమంచి ప్రసాద్ బాబు తెలిపారు. కాకుమాను ఎన్ జడ్పీ హై స్కూల్ నందు విద్యార్థుల ప్రోత్సాహర్థం ఆత్మీయ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కారుమంచి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం విద్యార్థులలో నూతన ఉత్సాహన్ని నింపింది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా కారుమంచి ప్రసాద్ బాబు మాట్లాడుతూ పరీక్షలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. కష్టపడి చదివితే విజయం తప్పక సాధ్యమవుతుందన్నారు. గ్రామ స్థాయిలో నుండి కూడా ఉన్నత స్థాయిలకు చేరుకోవాచ్చన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించ్చారు. విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధి కి దోహదం చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమం లో భాగంగా కారుమంచి ప్రసాద్ బాబు సర్టిఫికెట్ ఫైల్ లను అందించారు. పూర్వ విద్యార్థిని ప్రస్తుతం అమెరికాలోని పిట్స్ బర్గ్ నగరంలో నివసిస్తున్న కొంగర సునీత కాలేజ్ బ్యాగ్ లను అందించారు. పూర్వ విద్యార్థి ట్రై క్యాడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంగమూరి మాధవి ఎగ్జామ్స్ కిట్లను బహుకరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ బి. ప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మామిళ్లపల్లి రామ్ గోపాల్, గ్రామ టీడీపీ అధ్యక్షులు నల్లమోతు పూర్ణ చంద్రయ్య, విశ్రాంత డ్రాయింగ్ మాస్టారు లక్ష్మి నారాయణ, విశ్రాంత బయలజీ ఉపాధ్యాయిని మక్కెన జవహర్ రాణి, ప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు



**వినుకొండ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటనలో భాగంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు నాయుడు వినుకొండ విచ్చేస్తున్న సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలని, నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్పి గ్రౌండ్ లో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. అనంతరం వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించనున్నారని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఏరియా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన, ఆర్డీవో మధులత లతోపాటు, మున్సిపల్ చైర్ పర్సన్, షేక్ దస్తగిరి షకీలా, రన్నబ్, RTC police, మున్సిపల్,మెడికల్, ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెటులో'ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త'కు భారీ కేటాయింపులు

(మొదటి పేజీ తరువాయి)



"ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త" ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఇది వికసిత్ భారత్ ఏ2047 మరియు స్వర్ణాంధ్ర ఏ2047 దార్శనికతకు అనుగుణంగా రూపొందించబడిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, రాష్ట్రంలో పారిశ్రామిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసిందని ఆయన అన్నారు. ఏపీ – సీడీపీ పథకం క్రింద రూ. 200 కోట్ల వ్యయంతో 5 ఏళ్లలో 45 ఉమ్మడి సౌకర్య కేంద్రాల (జఖీజం) ఏర్పాటు చేయటం ద్వారా 1,688 కొత్త సంస్థలు ఆవిర్భవించనున్నాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 15 పార్కులు అందుబాటులోకి రాగా, 82 పార్కులకు శంకుస్థాపన పూర్తిచేసి మౌలిక సదుపాయాల కల్పనా కార్యకలాపాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహాయంతో కేంద్ర ప్రభుత్వ ఎం ఎస్ ఈ – సీడీపీ పథకం కింద 60–80% గ్రాంట్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 15–20% నిధులను భరిస్తోందని చెప్పారు.

**బడ్జెట్ 2026-27 కేటాయింపులు:**

క్లస్టర్ అభివృద్ధికి రూ. 111.82 కోట్లు,
మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 100.00 కోట్లు,
ఎంఎస్ఎంఈ యూనిట్ల ప్రోత్సాహకాలకు రూ. 229.36 కోట్లు,
ఎస్ సి పారిశ్రామికవేత్తలకు రూ. 316.38 కోట్లు, ఎస్ టి పారిశ్రామికవేత్తలకు రూ. 71.20 కోట్లు ప్రోత్సాహకాల కోసం కేటాయించటం జరిగిందన్నారు.

గత ఏడాదితో పోలిస్తే ఎంఎస్ఎంఈల ప్రమోషన్ కోసం ఈసారి రూ. 84 కోట్లు అదనంగా కేటాయించబడ్డాయని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలకు రుణ భరోసా కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ అమలులోకి వచ్చిందని, దీని కింద 95% వరకు రుణ గ్యారెంటీ లభిస్తుందని అన్నారు. ఇందుకోసం ప్రయోగాత్మకంగా బడ్జెట్‌లో రూ. 10.00 కోట్లు కేటాయించారని చెప్పారు. ఎంఎస్ఎంఈ లకు చెల్లింపులు వేగంగా జరిగేలా రాష్ట్రవ్యాప్త ు=వణూ మాండేట్‌ను ప్రభుత్వం జారీ చేయనుందని తెలిపారు.

కేంద్ర బడ్జెట్ 2026 తో అనుసంధానంలో భాగంగా మూడు ప్రధాన వ్యూహాలతో ముందుకు వెళ్ళనున్నామని అన్నారు.

**1. ఈక్విటీ సపోర్ట్ (పెట్టుబడి సహాయం):** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 10,000 కోట్ల ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్ సహాయంతో రాష్ట్రంలో "ఏపీ ఛాంపియన్ ఎంఎస్ఎంఈ మిషన్" ప్రారంభించబడుతుందని, దీని కింద రాష్ట్రంలోని టాప్ 500 ఎంఎస్ఎంఈ లను గుర్తించి వాటిని అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తామని అన్నారు.

**2. లిక్విడిటీ సపోర్ట్ (నగదు లభ్యత):** ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఎంఎస్ఎంఈ లు తాము సరఫరా చేసిన వస్తువులకు వెంటనే నగదు పొందే సదుపాయం కల్పిస్తారని, దీనిని జెమ్ పోర్టల్‌తో అనుసంధానిస్తారని తెలిపారు.

**3. ప్రొఫెషనల్ సపోర్ట్ (కార్పొరేట్ మిత్ర):** ఐసిఏఐ , ఐసిఎస్ఐ వంటి సంస్థల సహకారంతో 'కార్పొరేట్ మిత్ర' అనే నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు. వీరు జిల్లా పారిశ్రామిక కేంద్రాలు (ఐ×జ), ఎంఎస్ఎంఈ పార్కులలో ఉండి చిన్న పరిశ్రమలకు నిబంధనల అమలులో తోడ్పడతారని చెప్పారు.

హార్టికల్చర్ మరియు ఎగుమతి రంగం అభివృద్ధిలో భాగంగా కొబ్బరి, జీడిమామిడి, కోకో రంగాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానాల్లో ఉందని, కొబ్బరి ప్రాసెసింగ్‌లో రూ. 1,000 కోట్లు, కోకోలో రూ. 400 కోట్ల పెట్టుబడి సామర్థ్యం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కొత్త పథకాల ద్వారా ఈ ఉత్పత్తులను అంతర్జాతీయ బ్రాండ్‌లుగా మార్చనున్నామని తెలిపారు.

సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై సుంకం లేని దిగుమతి పరిమితిని 1% నుండి 3% కి పెంచడం వల్ల ఏపీలోని ఆక్వా రంగం మరింత ప్రపంచ స్థాయి పోటీని తట్టుకొని ముందుకు సాగుతుందని అన్నారు.

"రాష్ట్రంలోని ప్రతి ఇంటిని ఒక పారిశ్రామిక కేంద్రంగా మార్చడమే మా లక్ష్యంగా ఈ బడ్జెట్ కేటాయింపులు మన యువతను ఉద్యోగాల కోసం వెతికే వారి నుండి, ఉద్యోగాలు ఇచ్చే వారిగా మారుస్తాయని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలియజేశారు.

# అన్ని వర్గాలను తీవ్రంగా నిరుత్సాహపరిచిన బడ్జెట్

**-సన్నల సాయిరాం రెడ్డి**



**నంద్యాల, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముఖ్యమైనటువంటి హామీలకు ఈ బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు లేకపోవడం చాలా బాధాకరం అని సన్నల సాయిరాం రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళ లకు ప్రతినెలా 1500 రూపాయలు దాదాపుగా రెండు కోట్ల మంది మహిళలు ఈ పథకం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు .50సంవత్సరాలు పైబడి న ఈసీఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రతినెల 4000 పింఛన్ కోసం దాదాపుగా 20 లక్షల మంది ఎదురుచూపులు ఎదురు చూస్తున్నారని 20లక్షల మంది యువకులు ఉద్యోగం లేదా ఉద్యోగ ప్రతి కోసం వేచి ఉన్నారు అని అన్నారు .కాపునిక్షేమం కోసం 30000కోట్లు ప్రతి సంవత్సరం కేటాయిస్తారని హామీ ఇవ్వడం జరిగింది కేటాయింపులు లేవు అన్నారు .బిసి సంక్షేమం కోసం 30000 కోట్లు హామీ ఇవ్వడం జరిగింది ఎటువంటి కేటాయింపులు లేవు.ప్రభుత్వ ఉద్యోగస్తులకు పి ఆర్ సి ఐ ఆర్ డి ఏ లు పూర్తిగా చెల్లిస్తామని చెప్పారు కేటాయింపు లేవు అన్నారు. పారిశ్రామికవేత్తలకు రాయితీలు లేవు.పెట్రోల్ డీజిల్ ధరల తగ్గింపు లేవు అన్నారు .కరెంటు బిల్లు తగ్గింపు లేదు.కార్మికుల సంక్షేమ బోర్డు లేదు.పెళ్ళికానుక లేదు అన్నారు.ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ లేదు . చనిపోయిన వారికి బీమా లేదు అని తెలిపారు .పొదుపు సంఘాల వ్యాపారాలకు వడ్డీ లేని రుణం ప్రోత్సాహం లేదు . రైతులకు ప్రతి సంవత్సరం 20000 లేదు అన్నారు .రైతులకు ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ గిట్టుబాటు ధర లేవు.ప్రాజెక్టుల నిర్మాణానికి సరైన కేటాయింపులు లేవు.ఆరోగ్యశ్రీ పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలిపారు .విద్యార్థుల అభియంబర్స్మెంట్ నిధులు కేటాయించలేదు అని అన్నారు.విదేశీ విద్యకు నిధుల కేటాయింపు లేదు పేర్కొన్నారు. సంక్షేమ వసతి హాస్టళ్లకు సరైన నిధులు లేవు.గృహ నిర్మాణానికి కేటాయింపులు లేవు.ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు లేవు అన్నారు .ఈ విధంగా కుటుంబ ప్రభుత్వం ఇంకా అనేకమైనటువంటి సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత వాటర్ నీటిని విస్మరించడం చాలా బాధాకరం అని అన్నారు.

## పటాన్చెరు పట్టణంలో సేవాలాల్ జయంతి వేడుకలలో మాద్రి పృథ్వీరాజ్



**(జర్నలిస్ట్ఫైల్):**పటాన్చెరు పట్టణంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా, సేవాలాల్ మహారాజ్ సేవలను స్మరించుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.సమాజంలో సమానత్వం, ధర్మం, సేవా భావం అనే విలువలను బోధించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ ఆయన చూపించిన మార్గం మనందరికీ ఆదర్శం.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, సమాజ అభివృద్ధి కోసం ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సంకల్పించాము. సేవాలాల్ మహారాజ్ ఆశయాలు యువతలో చైతన్యం నింపాలని, సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**- జవహర్ నగర్ లో వాలీబాల్ క్రీడలు ప్రారంభించిన ములుగు రైస్ మిల్ అసోసియేషన్ ప్రసిడెంట్ బాదం ప్రవీణ్**

**- యువత డ్రగ్స్ ఉ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన**



**ములుగు, (జర్నలిస్ట్ ఫైల్) :** క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో జవహర్ నగర్ వాలీబాల్ ప్రీమియర్ లిగ్ సీజన్ -1 క్రీడలను ఆదివారం నిర్వహించగా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన కాసేపు క్రీడకారులతో వాలీబాల్ ఆట ఆడారు.అనంతరం క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవీణ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకుని గ్రామంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు శారీరక,మానసిక, ఉల్లాసానికి తోడ్పాటు అందిస్తాయని ఆయన,యువత సన్మార్గంలో నడవాలని,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు బాదం ప్రవీణ్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడల చీఫ్ ఆర్గనైజర్ కిరణ్,హతీష్,మనోజ్,భాస్కర్,రవి కుమార్, కార్తీక్ యూత్ నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిన సత్యసాయి స్కూల్ విద్యార్థి



**నంద్యాల, ఫిబ్రవరి 16(జర్నలిస్ట్ ఫైల్) :** అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌లో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిన సత్యసాయి విద్యార్థి సత్యసాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు విశ్వం ఎడ్యుటేక్ ఆధ్వర్యంలో శనివారంవిజయవాడలోని మన కళ్యాణ వేదికలో నిర్వహించినటువంటి అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో వేదిక్ మ్యాథ్ వాల్యూమ్ - 1 విభాగం నందు ఎస్ కార్తీక్ అనే విద్యార్థి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం జరిగింది . వేదిక్ మ్యాథ్ వాల్యూమ్ - 2 విభాగంలో కే.లక్ష్మీ ప్రణీత స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించడం జరిగింది అబాకస్ సీనియర్ లెవెల్ - 1 విభాగంలో సి.ఉదయ్ కిరణ్ అనే విద్యార్థి స్టేట్ 4 ర్యాంక్ సాధించడం జరిగింది.అబాకస్ సీనియర్ లెవెల్- 1 విభాగంలో విజువైలేజేషన్ విభాగం నందు ఎస్ సమీర్ కన్సలేషన్ బహుమతి సాధించడం జరిగింది.విద్యార్థులు సాధించినటువంటి ఈ ఘన విజయాలపై పాఠశాల కరస్పాండెంట్ రామిరెడ్డి మరియు మేనేజింగ్ డైరెక్టర్ మణికంఠ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు మరియు అందుకు సహకరించినటువంటి ఉపాధ్యాయులను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు.

## జగిత్యాల పట్టణ నడిరోడ్డున దారుణ హత్య

**-మహాశివరాత్రి పండుగపూట విషాదం**



**జగిత్యాల, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్‌లో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు.కర్రతో కొట్టి చంపారు. యువకుడు పోరండ్ల గ్రామానికి చెందిన విశ్వనాథ్ (30) గా గుర్తించారు.వివరాలోకి వెళ్లితే మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన యువతితో జగిత్యాల రూరల్ మండల అంతర్గాం గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన గంగాధర్ తో 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది.వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. భార్య భర్తల మధ్య విభేదాలు రావడంతో ఇద్దరు దూరంగా ఉంటున్నారు. ఏడాది క్రితం గంగాధర్ భార్యకు ఇన్స్టాగ్రామ్ లో విశ్వనాథ్ తో పరిచయం ఏర్పడింది.కొన్నేళ్లుగా వీరిద్దరూ సహజీవనం చేస్తున్నారు.మహాశివరాత్రి పురస్కరించుకొని దేవాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా యువతి భర్త గంగాధర్ మరో యువకునితో కలిసి కర్రతో దాడి చేసి విశ్వనాథ్ ను హత్య చేశారు.తల పై బలమైన గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## వలి కుటుంబానికి అండగా మంత్రి నారా లోకేష్ మరియు జనసేన ఎమ్మెల్సీ నాగబాబు..

**-అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.**

**-ఇన్‌క్రెడిబుల్ వెలుగోడు..,స్మార్ట్ సిటీ నంద్యాల పేజీలకు అభినందనలు..**




**వెలుగోడు, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్) :** వెలుగోడు మండలం లోని రాజనగర్ వీధి నందు గత 40 సంవత్సరాలుగా కొన్ని కుటుంబాలు కవ్వా బన్ను వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. అయితే గత రెండు వారాల కిందట తెలంగాణలోని మేడారం జాతరకు వ్యాపార నిమిత్తం వలి మరియు అతని సోదరులు వెళ్లాగా అక్కడ ఒక యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ మరియు కొందరు వారిపై ఇష్టానుసారంగా వివరించారు. అక్కడ వారి వ్యాపార సరుకులు ధ్వంసం చేశారు.అయితే ఆ వీడియోలు కాస్త సోషల్ మీడియాలో నెటిజన్లు చే వైరల్ అయ్యాయి.కొన్ని రోజులుగా కలవరపరుస్తున్న వెలుగోడు కవ్వ బన్ను వ్యాపారి వలి సంఘటనను టిడిపి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వలి కుటుంబానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అండగా నిలిచారు.ఘటనపై స్పందించిన మంత్రి నారా లోకేష్ వలి కుటుంబానికి అండగా ఉంటామని,త్వరలో వలి ని కలుసుకుంటానని హామీ ఇచ్చారు.వలి కవ్వ బన్ను రుచి చూస్తానని సోషల్ మీడియాలో కొనియాడారు. నారా లోకేష్ స్పందన పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాగే పొట్టకూటి కోసం కోవాబన్ను అమ్ముకుంటున్న చిరువ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదనీ ఎమ్మెల్సీ,జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటన తర్వాత చాలామంది చిరు వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. చిరు వ్యాపారులు విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించడానికి ఫుడ్ సేఫ్టీ అథారిటీలు ఉన్నాయి. ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. వలి లాంటి ఎందరో చిరు వ్యాపారులు ఈ రోజు బయటకొచ్చి వ్యాపారం చేసుకోవడానికి భయపడుతున్నారు. అటువంటి వారందరిలో ధైర్యాన్ని నింపడానికి వలిని పిలిపించి మాట్లాడి ధైర్యాన్ని నింపామని నాగబాబు తెలిపారు.అలాగే జరిగిన సంఘటనపై స్పష్టత ఇస్తూ, బాధితుడికి అండగా నిలుస్తూ,రాజకీయాల నేతల దృష్టికి తీసుకెళ్లినటువంటి వెలుగోడు సోషల్ మీడియా పేజీలు అయినటువంటి ఇంక్రెడిబుల్ వెలుగోడు మరియు స్మార్ట్ సిటీ నంద్యాల వారికి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## బీరంగూడలో పోలీసుల పటిష్ట నిఘా






**సైబరాబాద్, (జర్నలిస్ట్ ఫైల్) :** మహాశివరాత్రి పురస్కరించుకుని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సైబరాబాద్ పోలీసులు చేసిన ట్రాఫిక్ ఏర్పాట్లు సత్ఫలితాలని చ్చాయని ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్ తెలిపారు. గత ఏడాది ఎదురైన ఇబ్బందుల దృష్ట్యా ఈసారి పార్కింగ్ స్థలాలను పెంచి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించామని ,సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్ స్వయంగా ఆలయాన్ని సందర్శించి భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై సమీక్షించారని పేర్కొన్నారు.సీపీ నార్సింగి, బీరంగూడ, కేపీహెచ్‌బీ, ఇస్నాపూర్ ప్రాంతాల్లోనూ బందోబస్తును పర్యవేక్షించగా 50 సీసీ కెమెరాలు, డ్రోన్ల సాయంతో క్యూలైన్లు, వాహనాల కదలికలను నిరంతరం గమనించామని వెల్లడించారు. శాంతిభద్రతల విభాగం, ట్రాఫిక్, క్రైమ్, షీ టీమ్స్ సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సాఫీగా దర్శనాలు చేయించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నమ:శివాయ

**=అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం**

**= తరలి వచ్చిన భక్తజనం**

**= ఘనమైన ఏర్పాట్లు చేసిన శివాలయ కమిటీ చైర్మన్ సామాన్ శ్రీనివాస్**

**= శివోహం.. భోళా శంకరుని తలుస్తూ.. శివమయమైన కనగర్తి**



**(జర్నలిస్ట్ ఫైల్) :**ఇల్లందకుంట మండల పరిధిలోని కనగర్తి గ్రామ శివాలయం లో ఆదివారం శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించి ఘనమైన ఏర్పాట్లు శివాలయ కమిటీ చైర్మన్ సామాన్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు చేశారు. ఆదివారం ఉదయం 11.45 గంటలకు వృషభలగ్న సుముహూర్తమున శివరాత్రి రోజున "శివ పార్వతుల కళ్యాణం" జరిగింది. శివపార్వతుల కళ్యాణానికి ముఖ్యఅతిథిగా ఇల్లంతకుంట మండల ఎస్సై క్రాంతి కుమార్ హాజరయ్యారు. ఆదివారం ఉదయం 5 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన., 6 గంటలకు "మహా రుద్రాభిషేకాలు", 7 నుంచి 10 గంటల వరకు కోడె మొక్కులు, 11.45 గంటలకు "శివ పార్వతుల కళ్యాణ మహోత్సవము" మహావైభవముగా నిర్వహించడంతో పాటు , తదనంతరం నాగవల్లి కార్యక్రమము చేశారు. మధ్యాహ్నం 1 గంటల నుంచి "మహా అన్న ప్రసాద వితరణ" కార్యక్రమం చేపట్టారు.మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జమున దంపతులు అన్నప్రసాద దాతలుగా సహకరించారు. కనగర్తి గ్రామంలో ప్రజల ఆపదలను హరించుటకై పూర్వ పెద్దలు తమ గ్రామములో దాదాపు 321 సంవత్సరాల క్రితం కాశీ నుంచి లింగం తెప్పించి ప్రతిష్ఠించి పూజించారని,. ఇట్టి దేవాలయములో 14 సంవత్సరాల క్రితం శిథిలావస్థకు చేరిన శిఖరం, ధ్వజస్థంభంను గ్రామ ప్రజలు, ఇతర భగవత్ బంధువులైన దాతల సహకారంతో నూతన ధ్వజస్థంభ శిఖరం నవగ్రహ మండపం పునః ప్రతిష్ఠించినట్టు ఆలయ కమిటీ వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్ ఛార్జీ ప్రణవ్ చల్ల ప్యాకెట్ల దాత కాగా, కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని భక్తులకు పంపిణీ చేశారు. శివాలయ కమిటీ చైర్మన్ సామాన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుల్ల భరత్ కమిటీ సభ్యులు, కనగర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ సంపత్ రామంచ,ఉప సర్పంచ్ వట్టపల్లి శరత్ చంద్ర పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు గ్రామస్తులు, శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంతో మహాశివరాత్రి వేడుకలు

**-:శివనామస్మరణతో మారు మోగిన దేవాలయాలు**

**-:వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**



**రాయికల్ (జర్నలిస్ట్ ఫైల్) :** రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో మహాశివరాత్రి పర్వదినంసందర్భంగాశివపార్వతుల కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, వేదమంత్రాల నడుమ శివపార్వతుల దివ్య కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు తహసిల్దార్ నాగార్జున దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దానవేణి రాములు, ఆలయ కార్యనిర్వహణాధికారి విక్రం, మూటపెల్లి సర్పంచ్ సంగెం కీర్తన రమేష్, ఉప సర్పంచ్ బోడ రాజ్ కుమార్, కొత్తపేట గ్రామ నాయకులు మీనుగు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.మహాశివరాత్రి వేడుకల సందర్భంగా రాయికల్ పట్టణంలోని మన శివాలయంలో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిరూపాలను ఏర్పాటు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జ్యోతిర్లింగాలను దర్శించుకోవడం తమ జన్మ సార్థకమైందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎనుగందుల రమేష్, ద్వాదశ జ్యోతిర్లింగాల నిర్మాణ కర్త సదుల సంతోష్, మన శివాలయం శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.అలాగే రాయికల్ పట్టణంలోని ప్రాచీన దేవాలయమైన చెన్నకేశవ నాథాలయంలో కూడా మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి పంచముఖ లింగాన్ని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేశారు. రాత్రి పొడవునా భజనలు, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.మొత్తం మీద మహాశివరాత్రి సందర్భంగా రాయికల్ మండలం భక్తి శోభతో కళకళలాడింది.

# శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి చెంత ప్రత్యేక పూజలు నిర్వహించిన గుజ్జుల గౌరీశ్వర నాయుడు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నందికొట్కూరు పట్టణంలోని రాజవీధిలో వెలసిన అత్యంత పురాతన, మహిమాన్విత శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త, మిత్రభాషి గుజ్జుల గౌరీశ్వర నాయుడు. తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంలో మునిగితేలింది. పూజా అనంతరం గౌరీశ్వర నాయుడు, విలేకరులతో మాట్లాడుతూ ఆ పరమశివుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలని, ప్రతి ఇంటా సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి ఆ ఉమా రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు లభించి, లోకం శాంతియుతంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నులపండువగా మహా శివరాత్రి వేడుకలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



**యనమలకుదురు, ఫిబ్రవరి16(జర్నలిస్ట్ ఫైల్):** కృష్ణాజిల్లా లో ప్రసిద్ధిగాంచిన యనమలకుదురు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారిని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే కు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రభలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాశివరాత్రి పండుగ వేళ భోళాశంకరుడు అశీస్సులు తెలుగు ప్రజలందరి పై ఉండి సుఖసంతోషాలు జీవించాలన్నారు. ముక్కంటి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలని యార్లగడ్డ ఆకాంక్షించారు.

# బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి: పల్లా శ్రీనివాసరావు

కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో టెలికాన్ఫెరెన్స్
పాల్గొన్న నాదెండ్ల మనోహర్, పి.వి.ఎన్. మాధవ్



**అమరావతి, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి పేదవాడికి బడ్జెట్ ఫలాలు అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కూటమి నేత పల్లా శ్రీనివాసరావు సూచించారు. కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించిన టెలికాన్ఫెరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సంపద సృష్టి లక్ష్యంగా రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. విజన్--2047 దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా కేటాయింపులు చేసినట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రూ. 91,527 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పాఠశాల విద్యకు రూ. 32,308 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ. 22,942 కోట్లు, వైద్యారోగ్య రంగానికి రూ. 19,306 కోట్లు కేటాయించామని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడం కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు. బడ్జెట్‌లోని ముఖ్యాంశాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో టెలికాన్ఫెరెన్స్ నిర్వహిస్తున్న పల్లా శ్రీనివాసరావు. పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ తదితరులు.

# రోగి కూడా వినియోగదారుడే.... ఆసుపత్రుల్లో అమలు ఎక్కడ - చదలవాడ హరిబాబు





**గుంటూరు, ఫిబ్రవరి16(జర్నలిస్ట్ ఫైల్):** సేవల పరంగా పోల్చుకుంటే రోగి కూడా వినియోగదారుడే అని జాతీయ వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు చదలవాడ హరిబాబు అన్నారు. గుంటూరు జిల్లా వినియోగదారుల సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ అత్యవసర సమావేశంలో డాక్టర్ చదలవాడ హరిబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జీవోను అమలు చేయని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోగుల పరీక్షలు, స్కానింగ్‌లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఉన్నాయని, అయితే కరోనా సమయంలో మాత్రమే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చట్టం కింద ధరలు నిర్ణయించి అమలు చేయని వారిపై చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో సేవల ధరల వివరాలు, బోర్డులు ఉంచాల్సిన నిబంధన ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడం లేదని, ఇలాంటి సందర్భాల్లో ఆంధ్రప్రదేశ్ క్లినికల్, ప్రైవేట్ అల్లోపతి ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం లైసెన్సులు రద్దు చేయకపోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. "బీపీ, షుగర్ పరీక్షలు, వ్యర్థ ఐసీయూ రూం ఛార్జీలతో సహా అన్ని సేవలకు ప్రభుత్వం ధరలు నిర్ణయించి, వాటిని ఆసుపత్రిలో ప్రముఖ ప్రాంతాల్లో అందరికీ కనిపించేలా బోర్డులు ఉంచాలి. కానీ పశ్చిమ బెంగాల్‌లో కొంతమేర ఇది అమలవుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతోంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, వైద్య విద్యను అమ్మేవారే రాజ్యమేలుతున్నారని, వినియోగదారుల పరిరక్షణ సంఘాలు ఎన్నోసార్లు జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చినా, చర్యలు తీసుకోవలసిన అధికారులు నిద్రావస్థలో ఉన్నారని హరిబాబు విమర్శించారు. ఈ సందర్భంగా చేకూరి రాజశేఖర్ సమావేశంలో మాట్లాడుతూ, "రోగుల హక్కుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎంతో కొంత చట్టాలు చేసింది. కానీ వాటిని అమలు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరల బోర్డులను ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. కానీ గుంటూరు జిల్లాలో ఎక్కడా కూడా ఈ నిబంధన పాటించడం లేదు. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు సీరియస్‌గా తీసుకోవడం లేదు. రోగుల నుండి అధిక ధరలు వసూలు చేసే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లైసెన్సుల రద్దు వరకు వెళ్లాలి. లేకపోతే సామాన్య ప్రజల దోపిడీ ఆగదు" అని చేకూరి రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు బిరాల నాగేశ్వరరావు, చేకూరి రాజశేఖర్, జొన్నలగడ్డ వెంకటరత్నం, పోతూరి రంగారావు, గాయకోటి బేబీ సరోజిని తదితరులు పాల్గొని తమ వాదనలు వినిపించారు.

# ఆధార్‌లో ఇక అవి ఉండవు...!!




**జాతీయం, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్) :** దేశవ్యాప్తంగా గుర్తింపు పత్రంగా వినియోగిస్తున్న ఆధార్ కార్డులో మార్పులకు యుఐడిఎఐ శ్రీకారం చుట్టింది. ఇకపై జారీ చేసే ఫిజికల్ కార్డులపై ఫొటో, క్యూఆర్ కోడ్ మాత్రమే ఉండేలా నిర్ణయించింది. పుట్టిన తేదీ, చిరునామా వంటి వ్యక్తిగత వివరాలు కార్డుపై ఇక ఉండవు. క్యూర్ కోడ్ స్కాన్ ద్వారా బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు వివరాలు ధృవీకరించుకోగలవు. ఆధార్ కార్డులపై ఉన్న వివరాల ద్వారా సైబర్ మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# రొంపిచర్లలో జోరుగా కోడిపందాలు....!?

**రొంపిచర్ల, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్) :** మహాశివరాత్రి వేళ విప్పర్ల, కొనకంచివారిపాలెంలో గుట్టుచప్పుడు కాకుండా జూద క్రీడలు పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. విప్పర్ల, కొనకంచివారిపాలెం గ్రామాల పరిసర ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వాహకులు బరులు ఏర్పాటు చేసి




కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మహాశివరాత్రి సందర్భంగా పోలీసులు బందోబస్తు విధుల్లో నిమగ్నమై ఉండటాన్ని అదునుగా చేసుకున్న నిర్వాహకులు పందేల మైదానాలను సిద్ధం చేసి పెద్ద ఎత్తున పందాలు కాయిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కేవలం కోడిపందేలే కాకుండా గుండాట, కోతముక్క, చిత్తుబొమ్మ వంటి జూద క్రీడలు కూడా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ పందేలలో లక్షల రూపాయలు మార్పిడి అవుతున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా జరుగుతున్న ఈ జూద క్రీడలపై పోలీసులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా కోడెల కుటుంబ సభ్యుల అన్నదాన కార్యక్రమం



**నరసరావుపేట, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోడెల కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కోడెల కుటుంబానికి ఆత్మీయులు, జీడిసిబి మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు పాల్గొని అభినందించారు. గత 30 ఏళ్లుగా మహాశివరాత్రి సందర్భంగా నిరంతరంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోడెలతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని స్మరించుకుంటూ మానం వెంకటేశ్వర్లు భావోద్వేగంగా మాట్లాడారు. కోడెల కుటుంబం ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రశంసించారు. ఈ సేవా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కోడెల శివరామ్ కూడా పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. సేవే పరమో ధర్మం అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సామాజిక సేవా భావాన్ని చాటి చెప్పిన కోడెల కుటుంబానికి స్థానికులు అభినందనలు తెలిపారు.




# స్వర ఝురితో అఖండ నాదార్చన

- సంగీత సేవతో భక్తుల హృదయాలను తాకిన ఆధ్యాత్మిక పరిమళాలు



**విజయవాడ, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని గవర్నరుపేట శ్రీ సీతారామ చంద్రమూర్తి దేవస్థానంలో స్వర ఝురి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అఖండ నాదార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. సంగీత కళాకారులు సమర్పించిన సంగీత సేవ భక్తుల హృదయాలను ఆధ్యాత్మిక పరిమళాలతో నింపింది. 12 గంటల నిరంతర స్వర ప్రవాహ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన గాయకులు, వాద్యకారులు తమ భక్తి గానాలతో భక్తులను ఆధ్యాత్మిక లోకంలో విహరింపజేశారు. అఖండ నాదార్చనలో భాగంగా చిరంజీవి విష్ణుభట్ల లక్ష్మీ సంహిత ఆలపించిన సాంబశివ, నాద తనుమనిశం శంకరం, ఎందరో మహా నుభావులు, బ్రోచేవారెవరే.. అమూల్య కృతులు ఆలయ ప్రాంగణాన్ని భక్తిరసమయంగా ముంచెత్తాయి. ఆమె స్వరమాధుర్యం, భావప్రకటన, రాగాలాపనలోని నైపుణ్యం భక్తులను ఆధ్యాత్మికానుభూతిలోకి నడిపించాయి. ప్రతి కృతి దైవార్చనగా మారి, అక్కడి వాతావరణాన్ని నాదబ్రహ్మమయంగా తీర్చిదిద్దింది.

# గుంటూరులో పీజీఆర్ఎస్‌కు 217 అర్జీలు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** :సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ( పీజీ ఆర్ఎస్) రెవెన్యూ, నాన్ రెవెన్యూ అంశాలకు సంబంధించి ప్రజలు 217 అర్జీలను అందించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, డ్వామా పీడీ శంకర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిశీలించి పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులకు అందించారు. పీజీఆర్ఎస్ లోని రెవెన్యూ క్లినిక్ లో జిల్లా లోని 18 మండలాల తహసీల్దార్లు రెవెన్యూ అంశాల అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో జరిగిన పీ.జీ.ఆర్ఎస్ కు 217 అర్జీలు, తెనాలి డివిజన్ స్థాయికి సంబంధించి 12, గుంటూరు డివిజన్ స్థాయికిసంబంధించి 9, నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీలకు 53 అర్జీలు మొత్తం జిల్లాలో 291 అర్జీలు అందాయి. ప్రజలు అందించిన అర్జీలను సత్వర మే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. అదే వధంగా జిల్లాలో ప్రభుత్వ శాఖలకు సంబంధించి డార్మెంటరీ లో ఉన్న బ్యాంక్ అకౌంట్లను సంబంధిత శాఖల డీడీఓలు ఈకేవైసీ చేసి వెంటనే యాక్టివ్లోకి తీసుకురావాలని సూచించారు. కార్యాలయాల్లోని అన్ని ఫైళ్లను ఈ పి టి ఎస్ లో నమోదు ప్రక్రియను నూరు శాతం వెంటనే పూర్తి చేయాలి అన్నారు.

**సమస్యల అర్జీల వివరాలు**

గన్నవరం కు చెందిన డి నాగలక్ష్మి మంగళగిరిలో టిడ్కో హౌసింగ్ కి నగదు చెల్లించాలని ఇప్పటివరకు ఇల్లు కేటాయించలేదని అర్జీ అందించారు.

గుంటూరు శ్రీనగర్ కాలనీకి చెందిన మద్దాల వెంకటేశ్వర్లు ఇంటి నిర్మాణానికి గృహ నిర్మాణ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలని అర్జీ అందించారు.

దగ్గిరాల మండలం చిలువూరుకు చెందిన కాశీం పీరా బ్యాంకు రుణం చెల్లించటానిక మూడు నెలల వ్యవధి ఇప్పించాలని కోరుతూ అర్జీ అందించారు.

గుంటూరు నల్ల చెరువుకు చెందిన జక్కా నవీన్ కుమార్ తాను రూ. 10 లక్షలతో కొనుగోలు చేసిన ఇంటిని అమ్మినవారు ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందించారు.

మంగళగిరి మండలం నవులూరు కి చెందిన షాహీదా వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ అందించారు

తెనాలి స్వరాజ్ థియేటర్ సమీపంలో డ్రైనేజ్ కాలువపై షాపు నిర్మిస్తున్నారని వాటిని తొలగించాలని పలువురు అర్జీ అందించారు.

దుగ్గిరాల చిలువూరుకు చెందిన షేక్ నాగులా బంధువుల వద్ద రూ. 1.50 లక్షలు అప్పు తీసుకొని వడ్డీతో సహా తిరిగి చెల్లించిన మరల నగదు చెల్లించాలని నోటీసులు పంపించారు. న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందించారు.

తుళ్లూరు బోరుపాలెం కు చెందిన సీహెచ్ చంద్రశేఖర్ ఇంటి పన్ను అసెస్మెంట్ చేయాలని అర్జీ అందించారు.

ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ విజయలక్ష్మి, డీఈఓ సలీం భాషా, ఐసీడీఎస్ పీడీ ప్రసునా, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మి, ఆర్టీవో శ్రీహరి, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడీఏ సత్యన్నారాయణ, డీపీఓ సాయికుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# “వైద్యోనారాయణో హరి”కి నిదర్శనం డాక్టర్ మురుగేష్







- వైద్యుడిగా, లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సేవలకు మురుగేష్ ను వరించిన అమెరికా యూనివర్శిటీ “గౌరవ డాక్టరేట్”

**శాంతీపురం, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్)**

చిత్తూరు జిల్లా శాంతిపురం వాసుడు , దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యశ్రీ అందిస్తున్న హోమియో వైద్యుడు డా. మురుగేష్ కు ప్రతిష్టాత్మక గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ లభించింది. అమెరికాలోని డాల్వేర్ లో రిజిస్టర్ కాబడి, భారత యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వరిచ్చే గుర్తింపు పొంది వేలాదిమందికి సేవా దృక్పథంతో ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందిస్తున్న గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ సమాజంలో అన్ని రంగాల్లో విశిష్టసేవలు చేస్తున్న వారిని గురించి గౌరవ డాక్టరేట్ తో సత్కరించడం జరుగుతోంది. ఈ క్రమంలో చెన్నై మైలాపూర్లోని భారతీయ విద్యాభవన్ లో ఆదివారం జరిగిన డాక్టరేట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో మురుగేష్ కు సాంప్రదాయం వైద్య విభాగంలో డాక్టరేట్ లభించింది.ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఫౌండర్ మాన్యుయెల్ , వైస్ ఛాన్సలర్ వెంకటేశన్, ఐఏఎస్ - తమిళనాడు మాజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంపత్ కుమార్ , కడప జిల్లా మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ , మిసెస్ ఇండియా- ఫిట్నెస్ కోచ్ జయమహేష్ , చెన్నై సిటీ పోలీస్ కమీషనర్ రజని, మాయన్మార్ దేశ కౌన్సిల్ సభ్యులు రంగనాథన్, అంతర్జాతీయ న్యాయ నిపుణుడు శ్రీనివాస రావు , చెన్నై క్రైమ్ ఏఎస్పీ తంగరాజన్ , భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ కమిషనర్ సుకుమార్ , కలకత్తా కి చెందిన సుభాష్ సాహా, కర్ణాటకకు చెందిన డా. రామచంద్ర, తెలంగాణకు చెందిన వరుసగా ఆరుసార్లు ఎంఎల్ఏ తదితరులు పాల్గొన్నారు. దేశంలోని అనేక రంగాల్లో సేవలు చేసిన వందలాది మందికి డాక్టరేట్లు ప్రదానం చేసి సేవా యొక్క పరమార్థాన్ని బోధించారు.ఈ సందర్భంగా మురుగేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇకపై అనేక సమాజ సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు.

# జాతీయ నెట్ బాల్ పోటీలలో కృష్ణా యూనివర్సిటీ దూకుడు





**విజయవాడ, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల నెట్‌బాల్ టోర్నమెంట్లో రెండవ రోజు కృష్ణా యూనివర్సిటీ దూకుడు కనిపించింది. మారిస్ స్టెల్లా కళాశాలలో కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల నెట్ బాల్ పోటీలు రెండవ రోజు కృష్ణా యూనివర్సిటీ మొదట మాధవ యూనివర్సిటీ, పిండ్వారా (రాజస్థాన్) పై 39-03 తేడాతో ఘన విజయం సాధిం చింది. ండవ మ్యాచ్ లో జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్‌పై 42-27 తో గెలుపొందింది. తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ, సావిత్రిబాయ్ పూలే యూనివర్సిటీ, ఆర్ టి యుమ్ ఎన్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అఫ్ హర్యానా, హేంచంద్ యాదవ్ యూనివర్సిటీ, ఏ పి జె అబ్దుల్ కలాం టెక్నలాజికల్ యూనివర్సిటీ, బెంగళూరు యూనివర్సిటీ, అటల్ బిహారి వాజపేయి యూనివర్సిటీ, దావనగిరి యూనివర్సిటీ, సార్వజనిక యూనివర్సిటీ, కవి కులగురు కాళిదాస్ సంస్కృత యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కేరళ, మంగళూరు యూనివర్సిటీ, మహర్షి దయానంద్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ జట్లు గెలిచి లీగ్ బెర్తు రేసులో ముందుకు సాగుతున్నాయి. కొన్ని మ్యాచ్ లకు ముఖ్య అతిథులు గా ఇంచార్జి రెక్టార్ ప్రొఫెసర్ బసవేశ్వరరావు, నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డా. సూర్యనారాయణ, ఎన్ టి ఆర్ హెల్త్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. త్రిమూర్తులు, కృష్ణా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. నవీన లావణ్య లత పాల్గొని క్రీడాకారిణిలను పరిచయం చేసుకొని ప్రోత్సహించారు.



**ఆట కైనా పాట కైనా రెడీ**

దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారిణిలకు ఆటవిడుపుగా నిర్వహించిన క్యాంప్ ఫైర్ లో పి. బి. సిధార్థ విద్యార్థిని విద్యార్థులు చేసిన చేసిన రితమిక్ యోగ, గరగ నృత్యం ఈరోజు ప్రతేక ఆకర్షణగా నిలిచాయి. క్రీడాకారిణిలు కేరింతలతో ప్రాంగణం దద్దరిలింది అనే చెప్పాలి. ఆట కైనా పాట కైనా మేము రెడీ అన్నట్లు వారి ప్రతిభను బయట పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ పాల్గొని సాంస్కృతిక నృత్యాలు చేసిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కె. రాంజీ, ఇంచార్జి రెక్టార్ ప్రొఫెసర్ యమ్. వి. బసవేశ్వరరావు, మారిస్ స్టెల్లా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ ఇన్యాసమ్మ, కృష్ణా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. నవీన లావణ్య లత, అకాడమిక్ ఆఫీసర్ కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ డా. ఎన్. శ్రీనివాస్, కృష్ణా యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్లు, వివిధ యూనివర్సిటీ కోచ్ మేనేజర్లు, మారిస్ స్టెల్లా కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

- వేడుకగా మహా శివరాత్రి

**వికోట, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్)**

మహా శివరాత్రిని పురస్కరించుకుని అన్ని శైవ క్షేత్రాల్లో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు జరిగాయి.వికోట పక్కనే గల ఆసియా ఖండంలోని ఎత్తైన శివలింగంగల కోటిలింగాల క్షేత్రం వేలాదిమంది భక్తులతో కిటకిటలాడింది. మండల కేంద్రమైన వికోటలో వెలసిన కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలోనూ అర్చకులు ప్రత్యేక అలంకారంతో స్వామి వారిని అలంకరించారు. వేద మంత్రోచ్చారణల నడుమ ఉదయం అభిషేక ప్రియుడైన స్వామివారికి అభిషేకాదులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శివునికి ఇష్టమైన బిల్వపత్రాలతో, పూజా సామగ్రితో వందలాదిగా బారులుతీరిన భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వికోట పురవీధుల్లో రథంపై ఊరేగి భక్తులకు అభయమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజ శర్మ ,భాస్కర శర్మ తదితరుల ఆధ్వర్యంలో పూజలు వేడుకగా జరిగాయి. ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పట్టణంలో కమిటీచే ఏర్పాటుచేయబడిన అర్ధనారీశ్వరుని భారీ కటౌట్లు అందరినీ అలరించాయి.సాంస్కృతిక కార్యక్రమాలు సైతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆలూరి సీతారామయ్య , ఈశ్వర్ నగర్ వాసులు, పట్టణ భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దివ్యాంగులకు నూతన పెన్షన్ ఎప్పుడు?

- స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటం
- దివ్యాంగుల హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షులు కిరణ్ రాజ్ బందెల

**విజయవాడ, ఫిబ్రవరి 16 (జర్నలిస్ట్ ఫైల్)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 20 నెలలు పూర్తయ్యినప్పటికీ ఇప్పటివరకు ఒక్క కొత్త దివ్యాంగ పెన్షన్ కూడా మంజూరు చేయకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోందని వైఎస్ఆర్‌సీపీ దివ్యాంగుల విభాగం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, దివ్యాంగుల హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షులు కిరణ్ రాజ్ బందెల ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులు, ముఖ్యంగా అర్హులైన వారు, పెన్షన్‌పైనే ఆధారపడి జీవిస్తున్నారని ఆయన తెలిపారు. జీవన వ్యయం రోజురోజుకు పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల వారు



తీవ్రమైన ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. “పెన్షన్ అనేది దయాదాక్షిణ్యం కాదు, అర్హులైన పౌరుల హక్కు” అని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముగిసే సమయానికి రాష్ట్రంలో సుమారు 8 లక్షల 25 వేల మంది అర్హులైన దివ్యాంగులకు పెన్షన్ అందించబడిందని, ప్రస్తుతం ఆ సంఖ్య సుమారు 7 లక్షల 70 వేల మందికి మాత్రమే పరిమితమైందని ఆయన పేర్కొన్నారు. అంటే గత రెండు సంవత్సరాల్లో సుమారు 50 వేల పెన్షన్లు తగ్గినట్లుగా కనిపిస్తోందని ఆరోపించారు. కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు పెన్షన్లు పెరగాల్సిందిపోయి తగ్గిపోవడం ప్రజలకు ఆందోళన కలిగిస్తోందని అన్నారు. అర్హులైన వారికి తక్షణమే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, పెన్షన్ కోసం దరఖాస్తు చేసిన ప్రతి అర్హుడికి న్యాయం చేయాలని, పెన్షన్ మంజూరులో జరుగుతున్న ఆలస్యాలకు గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే దివ్యాంగులు, దివ్యాంగ సంఘాలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేపట్టాల్సి వస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కిరణ్ రాజ్ హెచ్చరించారు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## కన్నుల పండువగా శ్రీరామేశ్వరస్వామి రథోత్సవ శోభాయాత్ర



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గంగానమ్మ పేటలో వేంచేసియున్న శ్రీ పర్వత వర్ధని సమేత శ్రీరామేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేషంగా అన్నసమారాధన సేవలు, రథోత్సవ సేవ విశేషంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణా అధికారిణి రమణకుమారి ఉత్సవాలను పర్యవేక్షించగా, పెద్దరథం రథోత్సవ శోభాయాత్ర ఆలయం నుండి బయలుదేరి గాంధీ చౌక్ మీదుగా మెయిన్ రోడ్ గోపాల రెడ్డి వీధి మీదుగా ఆలయానికి చేరుకున్న, క్రమంలో భక్తులు విశేషంగా రథాన్ని లాగుతు శ్రీరామేశ్వర స్వామి సేవలో తరించారు. విఆర్ కన్సల్టెన్సీ నిర్వాహకులు పెసరలంక వెంకటరమణ కల్పన దంపతులు ఉత్సవాలలో ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కన్నెగంటి భాస్కరరావు, దివ్వెల వెంకట శ్రీనివాసరావు, పద్మావతి, కోసూరి సుబ్రహ్మణ్యం, తదితర భక్తులు రథోత్సవానికి సహకరించారు.

## శ్రీకృష్ణదేవరాయలు అరుదైన చక్రవర్తి



- మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి

బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్): భారతదేశంలోనే శ్రీకృష్ణదేవరాయలు అరుదైన చక్రవర్తి అని మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. బ్రహ్మంగారి మఠం అచలానంద స్వామి ఆశ్రమం వద్ద సోమవారం శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల ఫౌండేషన్, రాయల భువన విజయం సాహితీ వేదిక ఆధ్వర్యంలో రాయల జాతీయ మహాకవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ తులసి రెడ్డి మాట్లాడుతూ, ఎంతోమంది చక్రవర్తులు పాలనా దక్షులుగా మహావీరులుగా పేరుపొంది ఉంటారని అన్నారు. అయితే శ్రీకృష్ణదేవరాయలు పాలనా దక్షుడే కాక అటు సాహిత్యంలోనూ ఇటు సమరంలోనూ తిరుగులేని గొప్ప నాయకుడిగా పేరుగాంచాడని పేర్కొన్నారు. 2500 సంవత్సరాలు చరిత్ర తీసుకుంటే విజయనగర రాజుల పాలన స్వర్ణ యుగమని అన్నారు. 230 ఏళ్లు మహోన్నతంగా వెలిగిన సాలువ, సంగమ, తులువ, ఆరవీడు వంశ పాలనలో శ్రీకృష్ణదేవరాయలు 20 ఏళ్లు పాలించారని ఆయన పాలనా దక్షుడిగా పేరుగాంచారని తెలిపారు. ఏడు భాషలు తెలిసిన శ్రీకృష్ణదేవరాయలను బహు భాషా కోవిదులుగా కవిగా కవి పోషకుడిగా పాలకుడుగా త్రివేణి సంగమం గా చెప్పుకోవచ్చని తెలిపారు. విజయనగర సామ్రాజ్యం కాలగర్భంలో కలిసిపోయినా శ్రీకృష్ణదేవరాయలు సృష్టించిన సాహిత్యం ఎప్పటికీ నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే రాను రాను తెలుగు భాష కనుమరుగవుతుంది ఏమో నన్న ఆందోళన ఉందని అన్నారు. జీవో నెంబర్ 85 తో రాష్ట్రంలో తెలుగు మీడియం స్థానంలో ఇంగ్లీష్ మీడియం రావడంతో తెలుగు ప్రమాద స్థాయిలో పడిపోయిందని పేర్కొన్నారు. 2500 ఏళ్ళ చరిత్ర ఉన్న ప్రాచీన భాష అంతరించే ప్రమాదం లో పడటం బాధాకరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, ఏ కోర్స్ అయినా మాతృభాషలో జరగాలని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా రాష్ట్రంలో తెలుగు మాధ్యమం లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్కు చుట్టూ ఉన్న రాష్ట్రాల్లో తెలుగు మీడియం ఉందని మన రాష్ట్రంలోనే తెలుగు మీడియం లేకపోవడం శోచనీయమని అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు, అచలానంద ఆశ్రమం పీఠాధిపతి విరజానంద స్వామి, యోగి హర్షానంద నాథ్, బోధిహిన్, సమ్మెట మాధవరావు, డాక్టర్ తవ్వా వెంకటయ్య,బొమిశెట్టి రమేష్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో రామిశెట్టి శివశంకర్ డాక్టర్ బొగ్గవరపు మాల్యాద్రి లకు సేవా పురస్కారాలను అందించారు. అనంతరం కవులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయల ఫౌండేషన్ చైర్మన్ అల్లం రంగనాయకులు రాయల భువన విజయం సాహిత్య వేదిక అధ్యక్షుడు బొల్లు రామమోహన్ తదితరులు పాల్గొన్నారు

## పక్కాగా ఏకీకృత కుటుంబ సర్వే

బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్): ప్రభుత్వం చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వేలో వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఎంపీడీవో రామచంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం ఎంపీడీఓ తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఇంటి పన్నులు కట్టి అభివృద్ధికి సహకరించాలని కోరారు . పై కార్యక్రమాల్లో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పరిపాలన అధికారి నరసయ్య, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి : ఎమ్మెల్యే నసీర్

- రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టండి
- గంజాయిపై ఉక్కు పాదం మోపండి
- పోలీసు అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే నసీర్





గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : గుంటూరు నగరంలో చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీసు అధికారులకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. సోమవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో నియోజకవర్గంలోని పోలీసు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏడాది కాలంలో గుంటూరు నగరంలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ వంటి అంశాలపై వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో మసీదుల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు.

బస్టాండ్ ప్రాంతంలో పిక్ పాకెటింగ్, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు.

త్వరలో కొత్తపేట పోలీస్ స్టేషన్ నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టబోతున్నామని వెల్లడించారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపాలని, ఎక్కడైనా గంజాయిని ప్రోత్సహించినా సేవించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని సూచించారు. రోడ్ల పక్కన ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా ఉండే వాహనాలను నియంత్రించాలన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. లాడ్జిలలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని సూచించారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను సావధానంగా ఆలకించాలని చెప్పారు. పోలీసులకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చని, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**పవన్ కుమార్ కు ఎమ్మెల్యే నసీర్ అభినందనలు**

ఈ నెల 4 నుంచి 8 తేదీలలో ఢిల్లీలో జరిగిన ఓపెన్ ఇండియా ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కాంపిటేషన్ 2026లో గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పాత గుంటూరుకి చెందిన చెన్న పవన్ కుమార్ 2వ స్థానం సాధించి సిల్వర్ మెడల్, 200 ఖా డాలర్ నగదు బహుమతి గెలుపొందారు. చెన్న పవన్ కుమార్ కు సోమవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ పవన్ కుమార్ ను సన్మానించి అభినందించారు. ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. పవన్ కుమార్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఉద్యాన పంటలను ప్రోత్సహించండి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

- రైతు ఆదాయాన్ని పెంచండి
- వినుకొండను హార్టికల్చర్ హబ్ గా మార్చాలి
- వ్యవసాయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి



వినుకొండ ( జర్నలిస్ట్ ఫైల్ ) : ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులకు అధిక ఆదాయం కల్పించవచ్చని ఆ దిశగా వ్యవసాయ శాఖ ఉద్యోగులు పనిచేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ఉద్యోగులతో సోమవారం తన కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ తక్కువ నీటితో, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందటానికి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం చాలా అవసరం అన్నారు. గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉద్యాన పంట సాగు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం లో పండ్ల తోటల సాగుకు సారవంతమైన భూములు ఉన్నాయని, బోర్లు, బావులు నీటి వనరు ఉన్న భూముల్లో ఉద్యాన పంట సాగుకు రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, పూల తోటల సాగుకు ప్రభుత్వం ఉద్యాన అభివృద్ధి పథకం ద్వారా రాయితీలు అందిస్తుందని, మొక్కలు, డ్రిప్ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందజేస్తూ ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచి క్షేత్రస్థాయిలో ఉద్యాన పంట సాగును పెంచే విధంగా పనిచేయాలన్నారు.

పండ్లు, కూరగాయల పంట సాగుతో ఎకరానికి 2 నుంచి 3 లక్షల ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు.

క్షేత్రస్థాయి వ్యవసాయ ఉద్యోగులు అవకాశం ఉన్న ప్రాంతాల్లో రైతుల చేత ఉద్యాన పంటలు వేయించి అధిక ఆదాయాన్ని పెంచి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఆ దిశగా పయనిస్తుందన్నారు. ఉద్యాన పంట సాగును పెంచడంలో బాధ్యతగా పనిచేసే, ప్రతిభను కనపరిచిన ఉద్యోగులను అవార్డులు, క్యాష్ రివార్డులతో ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ మెటీరియల్ పంపిణీ

- ఆల్ ది బెస్ట్ : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు శాసనమండలి సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత చదువులకు చక్కని బాటను ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన "పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన మెటీరియల్" పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శ్రీకారం చుట్టారు. సోమవారం బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, మనతో పాటు మన సాటి వారు కూడా ఎదిగినప్పుడే మనం నిజమైన అభివృద్ధి సాధించినట్లు అని వ్యాఖ్యానించారు. అందుకే ప్రతి ఒక్కరూ సమాజం పట్ల పూర్తి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ప్రత్యేకించి పేద విద్యార్థుల చదువుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో చొరవ చూపాలని సూచించారు. ఎందుకంటే విద్యతోనే పేదరిక నిర్మూలన పూర్తిగా సాధ్యపడుతుందని ఆయన స్పష్టం చేశారు. అందరూ విద్యావంతులై అత్యున్నత శిఖరాలు అధిరోహిస్తే.. సమాజంలో పేదరికం దానంతటదే మటుమాయం అవుతుందని ఆయన వెల్లడించారు. అందుకే పేదరికం చదువుకు ఆటంకం కారాదన్న ఆశయంతో స్ఫూర్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసి తద్వారా పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నట్లు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, కార్పొరేటర్ షేక్ రోషన్, స్ఫూర్తి ప్రతినిధులు కంజుల సత్యనారాయణరెడ్డి, జ్వాలా, పార్టీ నేతలు విజయ మాధవి, విజయమ్మ, సత్యవతి, వెంకాయమ్మ, ఆలా కిరణ్, పరసా కృష్ణారావు, ఓర్చు శ్రీనివాసరావు, బైరెడ్డి రవీంద్రారెడ్డి, మన్నేపల్లి హనుమంతరావు, అరవ తిమ్మరాజు, సింగు నరసింహారావు, భాగ్యారావు, రెడ్డి కోటేశ్వరరావు, నారాయణ, చిన్న, నాగం కాశీ విశ్వనాథం, నవీన్, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శాప్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్




ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన శాప్ లీగ్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. రాష్ట్రంలోని అట్టడుగు స్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 'శాప్ లీగ్' తో నూతన క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ లీగ్ ఫిబ్రవరి రెండో వారం నుండి డిసెంబర్ వరకు ఏడాది పొడవునా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు, ముఖ్యంగా పాఠశాల స్థాయి విద్యార్థులు ఇందులో పాల్గొంటారన్నారు. దీని కోసం పాఠశాల విద్యాశాఖ, తో కలిసి పని చేస్తాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తారని, ఎంపికైన వారు నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఫిబ్రవరి 21 న తిరుపతిలో రాష్ట్ర స్థాయి చెస్ (జష్ట్రవం) లీగ్ ప్రారంభం కానుందన్నారు. కేవలం ప్రతిభను గుర్తించడమే కాకుండా, ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో కోనేరు హంపి, పి.వి. సింధు వంటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేలా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం కల్పించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ లీగ్ ద్వారా విభిన్న క్రీడల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని వెలికితీసే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ) కడప జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో బలిజ తెల్లగా కాపు సంఘం వారు నిర్వహిస్తున్న అన్నదాన సత్రం నందు నేడు శ్రీకృష్ణదేవరాయ 555 వ జయంతి సందర్భంగా బలిజ తెలగ కాపు సంఘం -2026 క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన సేవా సంఘం అధ్యక్షులు ధరిమిశెట్టి శ్రీనివాసరాయల్, మాజీ అధ్యక్షులు గోశెట్టి పిల్ల నారాయణ గారి శ్రీరాములు, హనుమంతు బాల నరసింహులు, శీలం అంకాలు గారి రామయ్య , మేనేజర్ కొక్కురవి మరియు కమిటీ సభ్యులు రాయల్,దరిమిశెట్టి వెంకట సుబ్బయ్య, గుర్రం చిన్న సిద్దయ్య, గణితం గుర్రయ్య, కోనేటి సుబ్బారాయుడు, కశెట్టి ఓబులేసు, గుర్రం తిమ్మయ్య గారి ఓబులేసు, సందు వీరయ్య, వాయిలేటి సూర్య,ప్రసాద్, శివ, వీరయ్య, ఆకుల కొండయ్య, పసుపులేటి ప్రసాద్, కె వెంకట సుబ్బయ్యపసుపులేటి గాజుల రామయ్య, దండు సంటెయ్య, శీలం వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు. ఈ శ్రీ కృష్ణదేవరాయ బలిజ కాపు సంఘ వారు నిర్వహిస్తున్న అన్నదాన సత్రం నందు ప్రతిరోజు బ్రహ్మంగారి మఠం కి విచ్చేయు భక్తులకు ప్రతినిత్యం అన్నదానం నిర్వహించడం జరుగుతుంది. అని సంఘం అధ్యక్షులు శ్రీనివాస రాయల్ తెలిపారు.

## 17న డీ వార్మింగ్ డే

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (డీ వార్మింగ్ డే)ను ఈ నెల 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో 17వ తేదీన ఉచితంగా ఇవ్వబడే అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చన్నారు. గుంటూరు జిల్లాలో గల 1 నుండి 19 సంవత్సరం గల బాల బాలికలు కు సుమారు 471937మందికి మాత్రలు వేయడం జరుగుతుందని చెప్పారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము రోజున డీవార్మింగ్ జరగని పిల్లలకు ఫిబ్రవరి 24వ తేదీన జరిగే మాప్-అప్ రోజున అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రను వేయాలని తెలిపారు.


**వయస్సు వారి డోసుల వివరాలు**

1 సంవత్సరం నుండి 2 సంవత్సరములు వయస్సు గల పిల్లలకు సగము మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలి 2 నుండి 3 సంవత్సరములు వయసు గల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలి. 3 నుండి 19 సంవత్సరము వయసు గల వారికి పూర్తి మాత్రను చప్పరించేటట్లు చూడాలి. మధ్యాహ్నం భోజనం చేసిన అర గంట తరవాత మాత్రలను వేయాలి.

నులిపురుగులు ఉంటే పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు కలుగుతాయని చెప్పారు. రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి రుగ్మతలు ఉంటాయన్నారు. పిల్లలకు నులిపురుగుల నిర్మూలన వలన రక్తహీనతను నివారిస్తుందని, పోషకాల గ్రాహ్యతను మెరుగు పడుతుందని, చదువుపై ఏకాగ్రతను, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. పరిసరాలలో నులిపురుగుల వ్యాప్తిని తగ్గించి సమాజానికి మేలు చేస్తుందన్నారు. నులిపురుగుల నుండి రక్షణకు శుభ్రత పాటించాలన్నారు. కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బూట్లు, చెప్పులు ధరించాలని, జహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదని, ఎప్పుడూ మరుగుదొడ్డిని ఉపయోగించాలని సూచించారు. మాత్రను చప్పరించి లేదా బాగా నమిలి శుభ్రమైన నీటితో మింగాలని తెలిపారు. నులి పురుగుల మాత్ర వలన ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ఎవరికైన వికారం, కనుపు నొప్పి వంటి సమస్యలు వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.

## నేడు మంగళగిరి ఎయిమ్స్ 2వ స్నాతకోత్సవం

- హాజరుకానున్న కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్
- ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) అహంతేమ్ శాంతా సింగ్
- ఎయిమ్స్ పురోగతిపై పుస్తక ఆవిష్కరణ
- రోగి సేవల్లో గణనీయ పురోగతి
- పరిశోధన రంగంలో ముందంజ



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): మంగళగిరి అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) 2వ స్నాతకోత్సవం మంగళవారం సాయంత్రం 4 గంటలకు సంస్థ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) అహంతేమ్ శాంతా సింగ్ తెలిపారు. సోమవారం అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ఉ రసాయనాలు-ఎరువులు శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ హాజరవుతారని తెలిపారు. గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఉ కమ్యూనికేషన్ ఉ ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటారని తెలిపారు.. కార్యక్రమానికి ఎయిమ్స్ మంగళగిరి అధ్యక్షుడు మేజర్ జనరల్ (డాక్టర్) తపన్ కుమార్ సాహా అధ్యక్షత వహిస్తారు.

స్నాతకోత్సవంలో 49 మంది ఎంబీబీఎస్ పట్టభద్రులు, 5 మంది ఎండి/ఎంఎస్ పీజీ విద్యార్థులు, 4 మంది పోస్ట్-డాక్టోరల్ సర్టిఫికేట్ కోర్సు విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.

**వైద్య విద్య, సేవల్లో మైలురాయి**

ఈ సందర్భంగా సంస్థ సాధించిన అభివృద్ధిని గణాంకాల ఆధారంగా రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఎయిమ్స్ మంగళగిరి వైద్య విద్య, ఉన్నత వైద్య సేవలు, ఆధునిక సదుపాయాల విస్తరణలో విశేష పురోగతి సాధించినట్లు డైరెక్టర్ తెలిపారు.

2018లో 50 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఎంబీబీఎస్ కోర్సు ప్రస్తుతం సంవత్సరానికి 125 సీట్లకు పెరిగింది. ప్రస్తుతం మొత్తం 748 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. 2022లో ఐదు విభాగాలతో ప్రారంభమైన పీజీ కోర్సులు ప్రస్తుతం 28 విభాగాలకు విస్తరించాయి. మొత్తం 250 మంది పీజీ విద్యార్థులు చదువుతున్నారు. ఈ ఏడాది కుటుంబ వైద్య శాస్త్రంలో ప్రత్యేక కోర్సు ప్రవేశపెట్టడం విశేషంగా నిలిచింది. 2024లో ప్రారంభమైన అత్యున్నత వైద్య విద్యా కోర్సులు పది విభాగాలకు పెరిగాయి.

నర్సింగ్, అనుబంధ వైద్య శాస్త్ర కోర్సులు విస్తరించడంతో పాటు జీవరసాయన శాస్త్రం, శరీర నిర్మాణ శాస్త్రం, సూక్ష్మజీవ శాస్త్రాల్లో పరిశోధన విద్య ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం సంస్థలో మొత్తం విద్యార్థుల సంఖ్య 996కు చేరుకుంది.

**రోగి సేవల్లో గణనీయ పురోగతి**

రోగి సేవల్లోనూ ఎయిమ్స్ గణనీయమైన పురోగతి సాధించింది. ఇప్పటివరకు 31 లక్షలకు పైగా బాహ్య రోగులు సేవలు పొందగా, రోజుకు సగటున 3,500 నుంచి 4,000 మంది వరకు సేవలు పొందుతున్నారు. 2019లో 84 వేల కేసులుగా ఉన్న నమోదులు 2025 నాటికి 8 లక్షల 46 వేలకు పైగా పెరగడం గమనార్హం.

అంతర్గత రోగి విభాగంలో పడకల సంఖ్య 650కు, అత్యవసర చికిత్స విభాగంలో 88కు పెరిగింది. శస్త్రచికిత్స మందిరాల సంఖ్య పెరిగింది. ప్రయోగశాలలు, నిర్ధారణ సేవలు కలిపి 57 లక్షలకు పైగా పరీక్షలు నిర్వహించగా, ప్రస్తుతం 38 ప్రయోగశాలలు సేవలందిస్తున్నాయి. ప్రజా ఆరోగ్య భీమా పథకం కింద 24 వేలకు పైగా రోగులకు ఉచిత చికిత్స అందించారు.

ఆధునిక వైద్య సేవల్లో భాగంగా శిశు అత్యవసర సంరక్షణ విభాగం, నవజాత శిశు సంరక్షణ విభాగం, రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు, హృదయ శస్త్రచికిత్సలు, అత్యాధునిక గుండె పరిశీలన కేంద్రం, క్యాన్సర్ చికిత్సకు అత్యున్నత యంత్రాలు, అంతర్గర్భాశయ రసాయన చికిత్స యంత్రం వంటి సదుపాయాలు ప్రారంభించబడ్డాయి.

**పరిశోధన రంగంలో ముందంజ**

పరిశోధన రంగంలోనూ ఎయిమ్స్ ముందంజలో నిలుస్తోంది. విజయవాడ ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వార్షిక పరిశోధన దినోత్సవంలో వందకుపైగా పరిశోధనా పత్రాలు సమర్పించబడ్డాయి. 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు పతకాలు ప్రదానం చేశారు.

సారాంశంగా, ఎయిమ్స్ మంగళగిరి రాష్ట్రంలో వైద్య విద్య, ఆధునిక వైద్య సేవలు, పరిశోధన రంగాలలో వేగంగా ఎదుగుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న ప్రముఖ సంస్థగా నిలుస్తోందని డైరెక్టర్ శాంతా సింగ్ పేర్కొన్నారు.

విలేకరుల సమావేశంలో డీన్ (అకాడమిక్స్) ప్రొఫ్. (డా.) దేశు రామమోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డా. రాజశేఖర్ మోహన్, డీడీఏ కల్నల్ శశికాంత్ తుమ్మ, మీడియా సెల్ చైర్పర్సన్ డా. పి.కె. శంకరన్, మీడియా సెల్ స్పోక్స్పర్సన్ డా. కొల్లూ వంశీ కృష్ణ రెడ్డి, నేహా తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** : మహాశివరాత్రి పవిత్ర సందర్భంగా గుంటూరు జిల్లా పెదకాకానిలోని ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు స్వామివారిని, భ్రమరాంబ అమ్మవారిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మంత్రి దంపతులకు ఆశీర్వచనం అందచేసి, స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందచేశారు. భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో శివనామస్మరణతో వాతావరణం ఆధ్యాత్మికతతో పరవశించింది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మహాశివరాత్రి వంటి పర్వదినం రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, శుభం, శ్రేయస్సు ప్రసాదించాలి. పరమేశ్వరుడి కృపతో రాష్ట్రం సుభిక్షంగా, సుసంపన్నంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను. శివుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిలవాలి అని ఆకాంక్షించారు. అలాగే ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. దేవస్థానం ఈవో పర్యవేక్షణలో దర్శనాలు, క్యూలైన్లు, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం వంటి సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేశారని ప్రశంసించారు. భక్తులు ప్రశాంతంగా పూజలు నిర్వహించేలా ఆలయ సిబ్బంది శ్రమించడం అభినందనీయమని పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు ఆధ్యాత్మిక ఆనందంతో జరుపుకోవాలని, శివనామస్మరణతో జీవితంలో ధైర్యం, దైవబలం పొందాలని మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు రూ.10 లక్షల విరాళం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)**: తెనాలి పట్టణానికి చెందిన డా. వడ్లమూడి బాబు రాజేంద్ర ప్రసాద్, వడ్లమూడి గోపాలకృష్ణయ్య వడ్లమూడి వెంకట లక్ష్మమ్మ ఫౌండేషన్, తెనాలి తరఫున జీరో పావర్టీ (పి 4) కార్యక్రమం కింద పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 10 లక్షల విరాళాన్ని అందించారు. ఈ ఉదార విరాళం తెనాలి శాసనసభ నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి ఉపయోగపడనుంది. జీరో పావర్టీ (పి 4) కార్యక్రమ లక్ష్యాలకు అనుగుణంగా విద్యా రంగాన్ని బలోపేతం చేయడం, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం ఈ విరాళం ప్రధాన ఉద్దేశ్యం.

రూ. 10 లక్షల చెక్కును గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాకు డా. వడ్లమూడి బాబు రాజేంద్ర ప్రసాద్ అధికారికంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, సమాజాభివృద్ధికి ఇది ఆదర్శప్రాయమైన ముందడుగు అని పేర్కొన్నారు. సమాజంలోని ఇతర దాతలు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ కుమారి, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ జెట్టి సౌలరాజు, యంగ్ ప్రొఫెషనల్ ప్రతిపాటి సురేష్ పాల్గొన్నారు.

## వైసీపీపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



- ఎన్నికల కోసం పేదలకు నకిలీ ఇళ్ళ పట్టాలు
- వైసీపీ పాలనలో పేదలపై ఘోర మోసం
- 'జనతా వారధి'లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకురి తిరుపతిరావు

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్)** : భారతీయ జనతా పార్టీ "జనతా వారధి" కార్యక్రమాన్ని సోమవారం గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకురి తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2019--2024 మధ్య పేదలకు "జగనన్న ఇళ్ల పట్టాలు" పేరిట చేసిన మోసాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నేతలు డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 2019-2024 మధ్య లేఅవుట్లు వేయకుండా, హద్దులు చూపించకుండా, రోడ్లు, నీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు లేని సుదూర ప్రాంతాల్లోని స్థలాలకు హడావిడిగా రిజిస్ట్రేషన్లు చేసి పేదలకు పంపిణీ చేశారని నేతలు ఆరోపించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం డ్రామాలాడారని, కానీ వాస్తవంగా ఒక్కరికి కూడా ఉపయోగపడే స్థలం కేటాయించలేదని పేర్కొన్నారు. గ్రామాలు, వార్డుల్లో జనతా వారధి కార్యక్రమంలో భాగంగా తిరుగుతున్న సమయంలో వందలాది మంది బాధితులు తమ వద్దకు వచ్చి, ఈ నకిలీ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని కోరుతున్నారని తెలిపారు. ఈ పట్టాలు ఉండటంతో ప్రస్తుత ప్రభుత్వం వారికి కొత్తగా స్థలం కేటాయించలేక, ఇల్లు కట్టుకోలేక పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

ఈ విషయాన్ని డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సీఎంకి నివేదించి పరిష్కరిస్తామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తెలియజేసి త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని బీజేపీ నేతలు తెలిపారు. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని కూడా అధికారులకు వివరించారు. గత వైఎస్సార్‌సీపీ పాలనలో పార్టీ కార్యకర్తల స్థలాలను అధిక ధరలకు ప్రభుత్వానికి విక్రయించి అవినీతి సొమ్ము సంపాదించారని, కానీ పేదవాడికి ఇల్లు మాత్రం కట్టించి ఇవ్వలేదని చెరుకురి తిరుపతిరావు ఆరోపించారు. ఇది పేదల ఆత్మగౌరవం, హక్కులపై జరిగిన దాడిగా పేదలు భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి కన్వీనర్ తోట శ్రీనివాస్, కో--కన్వీనర్ కత్తి సరోజినీ, పార్లమెంట్ సంయోజకుడు భీమనేని చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంటేటి బ్రహ్మయ్య, మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ, ఆఫీస్ సెక్రటరీ నాగేశ్వరరావు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు శ్రీను నాయక్, మండల అధ్యక్షుడు మల్లాల లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హరహర..... మహాదేవ నామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

- క్వారీ ఆలయానికి తరలివచ్చిన భక్తులు
- దేదీప్యమానంగా వెలుగొందిన అమరావతి
- శైవ క్షేత్రాల్లో శివరాత్రి శోభ
- భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు





**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)**: హరహర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులనామస్మరణలతో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా. శైవ క్షేత్రాలు మార్మోగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు శివాలయాలు బుధవారం తెల్లవారుజామునుంచే భక్తులతో కిటకిటలాడి పోయాయి. పల్నాడు జిల్లాలోని నరసరావుపేట వద్ద కోటప్పకొండ, గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ బాల కోటేశ్వర స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి. కోటప్ప కొండ లో త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తజనం విశేషంగా తరలివచ్చారు. బుధవారం తెల్లవారుజాము నుండి కోటప్పకొండకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కిక్కిరిసిపోయింది. అర్చకులు పెద్ద ఎత్తున స్వామివారికి విశేష పూజలు చేశారు. క్రింది నుంచి కోటప్పకొండ పైకి వెళ్ళడానికి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. వేలాది వాహనాలు కొండకు దిక్కుని నిలిచిపోయి. కావూరు, పురుషోత్తపట్నం, నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల నుంచి రంగురంగుల విద్యుత్ ప్రభలు కోటప్పకొండకు తరలివచ్చాయి. ఈ ప్రభలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారికి మొక్కుబడులు ఉన్నవారు చిన్న చిన్న ప్రభలను. రూపుదిద్దుకొని వాటిని కొండపైకి తరలించి ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు, దేవాదాయ శాఖ అధికారులు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు ఏర్పాటు చేశారు. కోటప్పకొండకు తరవస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఎప్పటికప్పుడు అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

**భక్తులతో కిట కిట లాడిన క్వారీ**

చేబ్రోలు మండలం వడ్లమూడి వద్ద వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని . దేవాదాయ శాఖ అధికారులు, పోలీసులు పెద్ద ఎత్తున, ఏర్పాట్లు చేశారు, బుధవారం ఉదయం నుంచి భక్తులతో క్వారీ కిక్కిరిసిపోయింది. గత రెండు రోజుల నుంచి భక్తులతో క్వారీలోని శ్రీ బాల కోటేశ్వర స్వామ వద్ద రద్దీ నెలకొంది. ఆలయ ఈవో పోతుల రామకోటేశ్వరరావు, ఆధ్వర్యంలో ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకమైన బారికెట్ ఏర్పాటు చేసి భక్తులను స్వామివారి దర్శనం కోసం అనుమతించారు. పెద్ద ఎత్తున ఆలయం వద్ద మహిళలు చేరుకుని మంగళ,బుధవారాల్లో పొంగళ్ళు పొంగించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పాటు సంఘము జాగర్లమూడి, గుంటూరు నగరంలో పలు శివాలయాలు భక్తులతో, శివనామస్మరణతో మార్మోగిపోయాయి. పెదకాకాని శివాలయం వద్ద కూడా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులు మునిపెన్నడూ లేనివిధంగా పెద్ద ఎత్తున ఆలయ మద్దకు తరలివచ్చారు. ఉదయం నుంచే పెద్దకాకాని శివాలయం పెద్ద ఎత్తున భక్తులతో పోటెత్తిపోయింది. అమరావతి అమరలింగేశ్వర స్వామి ఆలయం కూడా భక్తులు రాకతో కిటకిటలాడిపోయింది. అనేకమంది దూర ప్రాంతాల నుంచి కూడా. భక్తులు పెద్ద ఎత్తున అమరలింగేశ్వర స్వామి ఆలయం వద్దకు తరలివచ్చి స్వామివారిని దర్శించు కున్నారు. పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేసి మహాశివరాత్రి పర్వ దినోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**మహాశివరాత్రి సందర్భంగా కళకళలాడిన గుంటూరు శివాలయాలు**

నగరంలోని పలు శైవక్షేత్రాలతో మహాశివరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే స్వామి మూలవిరాట్‌కు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన అలంకరణ జరిగాయి. రాత్రి ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవమూర్తికి అంగరంగవైభవంగా కళ్యాణం నిర్వహించారు. అర్ధరాత్రి లింగోద్భవకాలంలో స్వామికి విశేష అభిషేకాలు అర్చనలు జరిగాయి. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే భక్తులు ఉపవాస దీక్షతో స్వామి దర్శనానికి బారులు తీరారు. స్వామిని దర్శించుకొని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామి నామస్మరణతో తెల్లవార్లు జాగారం చేశారు. నగరంలోని మారుతీనగర్ మారుతీదేవాలయంలోని శివాలయం, బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ధార్మిక ప్రాంగణంలో, సంపత్‌నగర్, ఆర్. అగ్రహారం, బ్రాడీపేట, అరండల్‌పేట, పాతగుంటూరు, మల్లికార్జునపేట తదితర ఏరియాలలోని శివాలయాల్లో మహాశివరాత్రి మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

## స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్ : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

- రైతును 'రాజు'గా చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ )** : సమతుల్య అభివృద్ధి దిశగా ఏపీ 2026-27 ఆర్థిక బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దృఢంగా నడిపిస్తూ అన్ని వర్గాలకు సమప్రాధాన్యత కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ. 3,32,205 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పనకు పెద్దపీట వేశామని ఆయన పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెబుతూ బీసీ సంక్షేమానికి రూ. 51,021 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ. 20,644 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ. 9,190 కోట్లు, మైనార్టీల అభివృద్ధికి రూ. 6,090 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

రైతు ఆదాయం పెంపు, యువత ఉపాధి అవకాశాల విస్తరణ, సంక్షేమ-అభివృద్ధి సమతుల్యానికి ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు రూ. 13,598 కోట్లు కేటాయించడం రైతులకు శుభపరిణామమని, "రైతును రాజు"గా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

విద్యా రంగాభివృద్ధికి రూ. 32,308 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ. 22,942 కోట్లు కేటాయించడం ద్వారా గ్రామీణాభివృద్ధికి ఊతమిస్తామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తి కోసం సమృద్ధిగా నిధులు కేటాయించామని, పల్నాడు ప్రాంతానికి ముఖ్యమైన వరికపూడిశాల ప్రాజెక్టు నిర్మాణానికి మరింత నిధులు సమీకరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ఐదేళ్ల పాలనలో రూ. 9.60 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా చెల్లించకపోవడం వల్ల 83 పథకాలు నిలిచిపోయాయని, అందులో వినుకొండ పట్టణ శాశ్వత త్రాగునీటి పథకం కూడా ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కేంద్ర-రాష్ట్ర అనుసంధాన పథకాలను పునరుద్ధరించేందుకు రాష్ట్ర వాటా చెల్లించి అమలు దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో "సూపర్ సిక్స్" పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ సంక్షేమం--అభివృద్ధి సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## మహా శివుడిని దర్శించుకున్న ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** : ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ మహాశివరాత్రి పర్వదినం ఆదివారం. సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మారుతీనగర్ లోని శివాలయంలో మహా శివుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు.

# దళిత యువకులకు ముమ్మాటికీ హత్యే..వెంటనే సిట్ ఏర్పాటు చేయాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ
- ఓబులేసు,సతీష్ మరణాలపైన అనేక అనుమానాలు
- మృతికి ప్రేమ వ్యవహారమే కారణంగా అనుమానం
- ఓబులేష్ సతీష్ మరణం పరువు హత్యగా మేము భావిస్తున్నాం
- ఈ కేసు పై సెట్ దర్యాప్తుకు మేము డిమాండ్ చేస్తున్నాం
- బడుగు బలహీన వర్గాలకు మందకృష్ణ మాదిగ ఎప్పుడు అండగా ఉంటాడు



**బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్ )**: వైయస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం లోని జోగుపల్లె తెలుగంగ కాలువ వద్ద ఈనెల 5వ తేదీ జరిగిన జోగుపల్లె గ్రామానికి చెందిన సతీష్ గుండాపురం గ్రామానికి చెందిన ఓబులేసులు మరణాలు అనేక అనుమానాలకు దారి తీసి అనేక మలుపులు తిరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై ఆదివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బ్రహ్మంగారిమఠం బ్రహ్మంగారిమఠం మండలం పర్యటించి మృతి చెందిన దళిత యువకుల గ్రామాలైన జోకుపల్లె గుండాపురం పర్యటించి మృతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని నింపి అసలు మరణానికి గల కారణాలేంటి ఈ మరణం వెనుక నిజా నిజాలను స్వయంగా ఆయన తెలుసుకొని యువకులు మృతి చెందిన తెలుగంగ కాలువ వద్దకు స్వయంగా వెళ్లి నీటి ప్రవాహాన్ని ఆ కాలువ లోతును ఆయన స్వయంగా పరిశీలించారు అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సతీష్ ఓబులేష్ మరణాల వెనుక ఎంతటి వ్యక్తులు ఉన్నా కూడా వదిలే ప్రసక్తే లేదని మీ కుటుంబాలకు అన్ని విధాలుగా ఈ మందకృష్ణ మాదిగ అండగా ఉంటాడని వారికి ధైర్యాన్ని చేకూర్చారు అనంతరం బ్రహ్మంగారిమఠంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడుతూ సతీష్ ఓబులేసుది ముమ్మాటికీ హత్య నని ఈ హత్య వెనుక తమకు అనేక అనుమానాలు ఉన్నాయని హత్యకు ప్రధాన కారణం సతీష్ కు నరసనపల్లి గ్రామానికి చెందిన ఒక యువతితో ప్రేమ వ్యవహారం ఉందని ఈ ప్రేమ వ్యవహారమే హత్యకు దారితీసిందని చాలా స్పష్టంగా అర్థమవుతుందని దానికి గల కారణాలు ఇటీవల కాలంలో సతీష్ ఆ అమ్మాయి ఇద్దరూ కొన్ని ప్రదేశాలలో రహస్యంగా కలుసుకున్న వీడియోలు వైరల్ అవుతున్నాయని వాటిని చూస్తే ఇది ముమ్మాటికీ హత్య అని సతీష్ ఆ యువతిని ప్రేమించినందుకుగాను వారి కుటుంబంలోని వ్యక్తులు ఇది తెలుసుకొని సతీష్ ను పరువు హత్య చేశారని సతీష్ ను చంపుతున్నటువంటి సందర్భంలో అతని స్నేహితుడైన ఓబులేసు పక్కనే ఉండగా సతీష్ ను చంపగా దాన్ని చూసిన ఓబులేసు ఎక్కడ విషయాన్ని బయటకి చెబుతాడో అనేటువంటి నేపథ్యంలో ఓబులేష్ ను కూడా అడ్డు తొలగించే కార్యక్రమాన్ని చేశారని దానికి ఎటువంటి సాక్ష్యం లేకుండా సాక్షాలన్నీ చెరిపి వేసే ప్రయత్నం చేశారని ఆ యువతి బంధువులు పోలీసులతో కుమ్మక్కై మొదట మృతి దేహం దొరికిన ఓబులేసు కుటుంబ సభ్యులతో తప్పుడు వాంగ్మూలం రాయించుకున్నారని సతీషు మృతదేహం దొరకకముందే సతీష్ కూడా మరణించాడనే వార్తను బయటికి ఎలా బయటపెట్టారని ఆయన ప్రశ్నించారు అంతేకాకుండా యువకులు మద్యం సేవించి కాలువలో పడారని తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి తీసుకెళ్లారని దీని వెనుక తమకు ఎస్పై పైన అనేక అనుమానాలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ హత్య వెనక ఎంతటి వ్యక్తులు ఉన్నా కానీ వారిని వదిలే ప్రసక్తే లేదని ఈ హత్య పైన ఎస్పీ ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గానికి సంబంధంలేని ఇద్దరు డిఎస్పీ లను ఏర్పాటు చేసి ఒక సిట్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అంతేకాకుండా ఈ కేసును ఎంత త్వరగా పరిష్కరిస్తే అంత మంచిదని కేసు నిర్లక్ష్యం వహిస్తే ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు అంతేకాకుండా మైదుకూరు నియోజకవర్గానికి సంబంధించిన బహుజన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఉండగా తన సొంత మండలం తన సొంత గ్రామానికి పక్కన ఉన్న యువకులు చనిపోతే ఎంతవరకు వారి కుటుంబాలను పరామర్శించలేదని ఆయన వెంటనే మృతుల కుటుంబాలను పరామర్శించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పి ఎస్పీ దృష్టికి వారు కూడా తీసుకెళ్లి కేసును వేగవంతం చేయాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు నాగరాజు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ మాదిగ ఎం.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్ మాదిగ, యం. ఎస్. పి జాతీయ నాయకులు నరేంద్ర మాదిగ,జిల్లా ఇంచార్జి ఈశ్వరయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాదిగ, యం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు రాజు, యం.ఈ.ఎఫ్ పిచికే బాబు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎంబడి ఈశ్వరయ్య, జోనఫ్,లక్కినేని బాబు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్ ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు గురయ్యా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నారాయణ,సంజీవ, వివిధ నియోజకవర్గాల ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం ఈ ఎఫ్ ఎం ఎస్ పి నాయకులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రభల వెలుగుల్లో కిటకిట లాడిన త్రికూటాద్రి

- తెల్లవారుజామునుంచే ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు
- తరలి వచ్చిన భారీ విద్యుత్ ప్రభలు
- త్రికూటాద్రికి భక్తుల తాకిడి







**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)**: కోటప్ప కొండకు వచ్చే ఒక్కో ప్రభకు ఎంత ఖర్చవుతుంది..

కోటప్పకొండమీదున్న త్రికోటేశ్వరస్వామి ఆలయంలో ఈ తెల్లవారుజామున 2 గంటలకు బిందెతీర్థంతో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహాశివరాత్రి వేడుకలకు ఆలయాన్ని ఆదివారం సుందరంగా ముస్తాబు చేశారు. కోటప్పకొండలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లుచేసిన అధికారులు.. 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక ఇక్కడికి వచ్చే ప్రభలు హైలెట్‌గా నిలుస్తున్నాయి..

కోటప్ప కొండకు వచ్చే ఒక్కో ప్రభకు ఎంత ఖర్చవుతోంది.

పల్నాడు జిల్లా నరసరావుపేటలోని కోటప్పకొండ శివరాత్రి శోభ సంతరించుకుంది. కోటప్పకొండ మహాశివరాత్రి తిరునాళ్లను రాష్ట్ర పండుగగా గుర్తించడంతో మరింత ప్రాధాన్యత పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు కోటప్పకొండకు తరలివస్తున్నారు. మరోవైపు కోటప్పకొండలో మహాశివరాత్రికి ప్రభల ప్రదర్శన అత్యంత వైభవంగా జరుగుతుంది. ప్రభల బండ్లకు కావలసిన ఎడ్లపై ప్రజలు అత్యంత శ్రద్ధ చూపుతారు. ప్రభలను రంగురంగుల కాగితాలతో అందంగా అలంకరించారు. కొన్ని ప్రభలకు విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేస్తారు. ఈ ప్రభల ఊరేగింపులో మొక్కులు మొక్కుకుంటు ప్రభ ముందు నడుస్తూ కోటప్పకొండకు బయలుదేరారు. ప్రభ ముందు తప్పెట వాయిద్యాన్ని గమకాలతో సాగిస్తూ వుంటే వాయిద్యానికి తగినట్టుగా బండికి కట్టిన ఎద్దులు ఠీవిగా నడుస్తున్నాయి. గ్రామాలగుండా ప్రయాణించేటప్పుడు గ్రామస్తులు ఎదురు వచ్చి స్త్రీలు కడవలతో వార పోయగా, పురుషులు కత్తి చేత బట్టి, దండకాలు చదువుతున్నారు.

**ఒక్కో ప్రభకు ఎంత ఖర్చు అవుతుంది..?**

ప్రభ... పల్నాడు సంస్కృతిలో భాగం.. కోటిన్నొక్క ప్రభ వస్తే కోటప్ప స్వామి కొండ దిగి వస్తాడని భక్తులు నమ్ముతారు. అందుకే ప్రతి గ్రామం నుండి పండుగ రోజు ప్రభ కట్టుకొని కొండకు వస్తారు. ప్రభ 60, 70 అడుగుల ఎత్తు ఉంటుంది. ఒక్కొ ప్రభ నిర్మించడానికి ముప్పై నలభై లక్షల రూపాయల ఖర్చవుతుంది. తమ గ్రామం సుభిక్షంగా ఉండటానికి పాడిపంటలు సమృద్ధిగా ఉండి పశుపక్ష్యాదులతో గ్రామాలు తులతూగాలని కోరుకుంటూ ఈ ప్రభలు నిర్మిస్తారు. చిన్న పిల్లలు, ఆడవాళ్ళు, పెద్దలు అందరూ పండుగ రోజు ఈ ప్రభను కొండకు చేర్చడానికి నడుం కడతారు. హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నా, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నా కోటప్ప కొండకు రావడం ఆనవాయితీ. కోటప్పకొండ చుట్టు పక్కల గ్రామాలైన కావూరు, ఐసాయపాలెం, మద్దిరాల, యడవల్లి, అప్పాపురం, గోవిందాపురం, కోమటినేని వారి పాలెం, కమ్మవారి పాలెం ఇలా అనేక గ్రామాల నుండి ఈ ప్రభలు వస్తుంటాయి. మహా శివరాత్రి సందర్భంగా రాత్రి జాగారానికి ఈ ప్రభలే ప్రత్యేక ఆకర్షణ... సంక్రాంతికి ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ తమవాళ్లు వచ్చినా రాకపోయినా కోటప్ప కొండ తిరునాళ్ళకు మాత్రం తప్పకుండా వస్తారని మహిళలు చెబుతున్నారు. ప్రభలు అంగరంగవైభవంగా కొండకు బయలుదేరాయి... అంటూ భక్తులు ఉత్సాహంగా కొండకు తరలి వస్తున్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467